# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం








ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 15 జూలై 2024 | సంపుటి: 17 | సంచిక: 72 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# మీరేం చేశారు..?

## ఔటర్ తెచ్చింది మేము.. ఐటీ తెచ్చింది మేము
## ఎయిర్ పోర్ట్ కట్టింది మేము

బీఆర్ఎస్ గంజాయి, డ్రగ్స్ తెచ్చింది

ప్రభుత్వాన్ని పడగొడతామని ఆంబోతుమాటలు

మీరు పడగొడతామంటే తాము నిలబెడతాం

బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు



గౌడన్నలు పౌరుషానికి, పోరాటానికి మారు పేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం లష్కర్ గూడలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఆధునిక టెక్నాలజీతో తయారు చేసిన సేఫ్టీ కిట్లను గీత కార్మికులకు అందజేసిన అనంతరం సీఎం ప్రసంగించారు. బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కాంగ్రెస్ హైదరాబాద్ కు ఏం చేసింది అంటున్నారు.. 'ఔటర్ తెచ్చింది మేము.. ఐటీ తెచ్చింది మేము.. ఎయిర్ పోర్ట్ కట్టింది మేము' అని రేవంత్ రెడ్డి తెలిపారు. మీరేం చేశారు.. గంజాయి, డ్రగ్స్ తెచ్చారని బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము ఏదో ఒకటి చేసుకుంటూ పోతుంటే.. కాళ్ళల్ల కట్టే పెట్టే పనిలో వాళ్ళు ఉన్నారని మండిపడ్డారు. వీళ్ళ పని ఐపోయింది అన్నోడు ఎక్కడ ఉన్నాడు.. కనపడకుండా పోయాడని సీఎం విరుచుకుపడ్డారు. రోజూ ఎవరున్నారు.. ఎవరూ లేరు అని లెక్క పెట్టే పనిలో ఉన్నాడని బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడితేనే అభివృద్ధి జరుగుతుందని ప్రకాష్ గౌడ్ లాంటి వాళ్లు కాంగ్రెస్ లో చేరారని సీఎం పేర్కొన్నారు. రేవంత్ బలపడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అందరూ తమ వైపు వస్తున్నారన్నారు. పార్టీలోకి వచ్చే వాళ్లకు ఏమిస్తా.. నా దగ్గర ఏముందని.. నా అంగీ లాగు అమ్మినా పైసా రాదని సీఎం తెలిపారు. ప్రకాష్ గౌడ్ కి, ఎగ్గే మల్లేశంకి పైసలు తక్కువ ఉన్నాయా.. ఎగ్గె మల్లేషమే ప్రపంచ బ్యాంకుకి అప్పు ఇచ్చే స్థాయిలో

మిగతా 2లో..



## వరుసగా రెండో సారి చాంపియన్ అల్కరాజ్

డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్ టైటిల్ ను మరోసారి గెలుచుకున్నాడు. నేడు ఆదివారం జులై 14 2024 జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో నొవాక్ జకోవిచ్ ను వరుస సెట్స్ లో ఓడించి వరుసగా రెండో సారి చాంపియన్ అయ్యాడు. మొదటి సెట్ నుండే దూకుడును ప్రదర్శించిన అల్కరాజ్ నిర్ణయాత్మక మూడో సెట్ లోనే ఆటను పూర్తి చేసాడు. 6-2, 6-2, 7-6 తో నొవాక్ జకోవిచ్ ను వణికించి ట్రోఫీని ముద్దాడాడు. దాంతో సింగిల్స్ లో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలవాలనుకున్న కల కలగానే మారింది. ఇక ఈ టోర్నీ మొదలైనప్పటి నుండి అల్కరాజ్ అదరగొట్టాడు. సెమీఫైనల్లో డానిల్ మెద్వెదేవ్ ను మట్టి

మిగతా 12లో..



## ట్రంప్‌పై పేలిన తూటా

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు

దుండగుడి కాల్పుల్లో ట్రంప్ చెవికి గాయం

దుండగుడిని హతమార్చిన భద్రతా బలగాలు

దాడిని తీవ్రంగా ఖండించిన బైడెన్

ట్రంప్ త్వరగా కోలుకోవాలి: కమలా హారిస్

దాడిని దేవుడే అడ్డుకున్నాడు: ట్రంప్

పెన్సిల్వేనియా: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ర్యాలీలో కాల్పులు చోటుచేసుకున్నాయి. పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో గాయపడిన ట్రంప్‌ని ఆస్పత్రికి తరలించారు. దుండగుడి కాల్పుల్లో ట్రంప్

మిగతా 2లో..

# డీఎస్సీ రద్దు కుదరదు..

రాష్ట్రం తెచ్చుకుంది ఉద్యోగాలకోసమే

విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితంగా రాష్ట్రం ఏర్పాటు

మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం

త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్

6వేల పోస్టులతో త్వరలో మరో డీఎస్సీ

డిప్యూటీ సీఎం కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: కేసిఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగ , యువతీ యువకులకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తెచ్చుకుంది ఉద్యోగాలకోసమని తెలిపారు. అనేక ఉద్యమాలు, విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. అందుకే తమ ప్రభుత్వం ఉద్యోగాలపై దృష్టి పెట్టి 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. విద్యా వ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్యానందించాలని డీఎస్సీ ప్రకటించామని తెలిపారు. గాంధీభవన్‌లో భట్టివిక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. పదేళ్ల డీఎస్సీని ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్

మిగతా 2లో..

## విద్యుత్ కమిషన్‌పై సుప్రీంకోర్టుకు కేసీఆర్

కమిషన్ రద్దు చేయాలని కోరుతూ పిటిషన్

నేడు విచారణ చేపట్టనున్న సీజేఐ ధర్మాసనం



విద్యుత్ కమిషన్‌పై మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విద్యుత్ కమిషన్ రద్దు చేయాలని కోరుతూ పిటిషన్ వేయనున్నారు. ఈ క్రమంలో.. నేడు సీజేఐ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. విద్యుత్ కమిషన్ రద్దు కోరుతూ గతంలో కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.. తాను ముఖ్యమంత్రిగా ఉన్న

మిగతా 2లో..

## నేడు నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి

ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్-1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో సోమవారం తలపెట్టిన రాష్ట్ర సచివాలయం ముట్టడిని జయప్రదం చేయాలని నిరుద్యోగులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు నిరుద్యోగులు సిద్ధమయ్యారు. న్యాయమైన డిమాండ్లు నెరవేరేదాకా ఆందోళనలను కొనసాగిస్తామని

మిగతా 12లో..



# నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా సీఎం మాట్లాడుతున్నారు

తన స్థాయిని దిగజారి, దివాలాకోరుతనంతో వ్యాఖ్యలు

నిరుద్యోగులకు సీఎం క్షమాపణ చెప్పాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

నిరుద్యోగ యువత, విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, వారికి సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ వెంటనే చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా సీఎం తన స్థాయిని దిగజారి, దివాలాకోరుతనంతో మాట్లాడారని మండిపడ్డారు. ఎనిమిది నెలల్లో ఒక నోటిఫికేషన్ ఇవ్వలేని కాంగ్రెస్ సర్కారు.. నాలుగు నెలల్లో 2 లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తుందని నిలదీశారు. రేవంత్‌రెడ్డికి సత్తా, చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాలు, నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్‌పై శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో స్వర్ణకిలారి రచించిన 'మేక బతుకు' పుస్తకాన్ని ఆదివారం కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగుల కోసం దీక్షచేసిన నిరుద్యోగ అభ్యర్థి మోతీలాల్‌ను అవమానించేలా సీఎం మాట్లాడటం తగదని హితవు పలికారు. రాజకీయ నిరుద్యోగులుగా అశోక్‌నగర్ కోచింగ్ సెంటర్లకు వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకున్న రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి.. అవే కోచింగ్ సెంటర్లు, నిరుద్యోగ అభ్యర్థులను అవమానించేలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అశోక్‌నగర్‌లోని నిరుద్యోగులు, విద్యార్థులను సన్నాసులు అంటున్న రేవంత్‌రెడ్డి సన్నాసా? లేదా రాహుల్‌గాంధీ సన్నాసా? చెప్పాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌ను దించి కాంగ్రెస్‌ను

మిగతా 2లో..

## హరీశ్ రావు బీజేపీలోకి రావొచ్చు..

కానీ ఎవరైనా రాజీనామా చేయాల్సిందే

కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికి కాపాడుకునే దుస్థితికి చేరుకుంది. ఇందులో భాగంగానే బీజేపీలో విలీనం కావాలనే నిర్ణయాన్ని బీఆర్ఎస్ అధిష్టానం తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. బయటికి మాత్రం బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పై విమర్శలు కొనసాగిస్తూ ఉండటంతో కొన్ని అనుమానాలు వచ్చాయి. కానీ, తాజాగా బీజేపీ నేతలు తమ పంథా మార్చినట్టు తెలుస్తున్నది. బీఆర్ఎస్ కీలక నేతలపై ప్రశంసలు కురిపించడం దేనికి సంకేతం అనే చర్చ మొదలైంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ కీలక నాయకుడు హరీశ్ రావు ప్రజల మనిషి అని కితాబిచ్చారు. హరీశ్ రావు మంచి నాయకుడని, ప్రజల మనిషి అని బండి సంజయ్

మిగతా 12లో..





## తెరుచుకున్న రత్న భండార్

పూరి జగన్నాథుడి ఆలయంలోని రత్న భండార్‌ను 46 ఏళ్ల తర్వాత మళ్లీ తెరవాలని నిర్ణయించారు. గుడి నిర్మాణానికి ఏ సమస్య రాకుండా.. అవసరమైతే రిపేర్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ముందుగా వెలుపలి రత్న భండార్‌ను ఓపెన్ చేయాలి. ఆ తర్వాత లోపలి రత్న భండార్‌ను ఓపెన్ చేసి నగలను బయటికి తీసుకురావాలి. వాటిని లెక్కించాలి. అదే సమయంలో అవసరమైన రిపేర్లను చేసే పనిని ఏఎస్ఐ చూసుకుంటుంది. రత్న భండార్‌లోని నిధులకు సర్పాలు కాపలాగా ఉన్నాయని పెద్దలు చెప్పారు. దీంతో పాము ఆటగాళ్లను, వాటి నుంచి కాపాడటానికి ప్రత్యేక బృందాన్ని, వైద్యులను

మిగతా 2లో..

# రికవరీ నోటీసులు ఇవ్వొద్దు

తెలంగాణ సీఎస్ శాంతి కుమారి కీలక ఆదేశాలు

అనర్హులకు నోటీసులివ్వడంపై ప్రభుత్వం స్పష్టత

హైదరాబాద్: సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతోన్న అనర్హులకు నోటీసులివ్వడంపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. సంక్షేమ పథకాల్లో అనర్హులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, త్వరలోనే అర్హులే లబ్ధి పొందేలా స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేస్తామని వెల్లడించింది. మార్గదర్శకాలు ఇచ్చే వరకు రికవరీ నోటీసులు ఇవ్వొద్దని సీఎస్ శాంతి కుమారి అధికారులకు సూచించారు. అనర్హులకు లబ్ధి, రికవరీపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేద కుటుంబాల వారికి అందాల్సిన



మిగతా 12లో..

## అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎంపీ గోడం నగేష్ కు వినతి పత్రం

ఆసిఫాబాద్ జూలై 14( ప్రజాజ్యోతి)
అసిఫాబాద్ జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటుచేయాలనీ జిల్లాలో పర్యటించిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎంపీ గొడం నాగేష్ కు ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు తో పాటు బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఎంపీ గోడం నాగేష్ కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో



ఉన్నత విద్య విషయంలో చాలా వెనుకబడి ఉందని అన్నారు డిగ్రీ లు చేస్తూ విద్యార్థులు వ్యవసాయం పైనే ఆధార పడి జీవనం గడుపుతున్నారు జిల్లా లో రైతన్నలకు విద్యార్థులకు వ్యవసాయంపై ఎక్కువ నైపుణ్యం ఉండటంతో పాటు పై చదువుల కొరకు జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీని విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తే విద్యార్థులకు పై చదువు తో పాటు రైతన్నలకు వ్యవసాయంలో సాంకేతిక అధునాతను పద్ధతులను నేర్చుకొని రైతులకి వారి కొడుకు బిడ్డలకు మేలు జరిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం చొరవ తీస్కొని కృషి చేయగలరని ఎంపీ గోడం నాగేష్ కు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లాబీసీ యువజన సంఘం నాయకులు గజ్జల లక్ష్మణ్, యువ నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ సామజిక కార్యకర్త కల్లూరి ప్రశాంత్, టొమ్రే శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

బెల్లంపల్లి,జూలై 14(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.




కీ||శే|| శ్రీ జనగాం బానయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు భార్య జనగాం నర్సమ్మ,కొడుకు- కోడలు నాగరాజు-అంజలి, మనుమరాలు అశ్రీత, మనుమళ్ళు అభినవ్,నాగచైతన్య గార్ల పూర్తి సహకారంతో బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 272వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నేవరం తిరుమల చారి,సిద్దమల్ల రఘు, యూసుఫ్ చందుపట్ల లింగమూర్తి, రజియా,జిల్లాల సుధాకర్ పాల్గొన్నారు.

## వారణాసిలో కాశీ ఖండం ప్రవచనాలు

బెల్లంపల్లి,జూలై 14(ప్రజా జ్యోతి)
శ్రీ వాసవి భజన బృందం సహాయక సంఘం వారి ఆధ్వర్యంలో 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు 8 రోజులు శృంగేరి ఆస్థాన ప్రవచకులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి సహకారంతో వారణాసిలో కాశీఖండం ప్రవచనం మరియు ఏడు రోజుల భజన సప్తాహం రుద్ర హోమం శివ



కళ్యాణం కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించడం గాను బెల్లంపల్లి నియోజకవర్గ సోదరీ సోదరీమణులతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా హైదరాబాద్ నుండి మొత్తము 32 మందితో వారణాసికి వెళ్లడానికి రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరడం జరిగింది రైల్వే స్టేషన్ నుంచి వీడ్కోలు పలకడానికి ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జెడ్పిటిసి మాజీ కారుకూరి రామచందర్ , మండల కాంగ్రెస్ నాయకులు జైన శ్రీనివాస్ , బెల్లంపల్లి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త దత్తాత్రేయ ట్రేడర్స్ శ్రీనివాస్ , వంశీకృష్ణ , యాదగిరి అలాగే రైల్వే స్టేషన్ మాస్టర్ మరియు అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ వీడ్కోలు పలుకుతూ మీ యాత్ర శుభప్రదం కావాలని తెలియజేయడం జరిగింది.

## ఆటో డ్రైవర్లు ప్రతినిధిగా మొయ్య రాంబాబు.

మందమర్రి, జూలై 14 (ప్రజాజ్యోతి ) : మందమర్రి ఆటో డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి పాఠశాల మైదానంలో జరిగిన ఎన్నికల్లో మొయ్య రాంబాబు గెలుపొందారు. బరిలో నిలిచిన మేడి రాజుకు 111 ఓట్లు పోల్ కాగా మొయ్య రాంబాబుకు 177 వచ్చినట్లు యూనియన్ సభ్యులు తెలియజేశారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ చేపట్టి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకొని మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, ఓనర్లకు అన్నివిధాలా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.



# జిల్లా ప్రజలు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు

ఆసిఫాబాద్ జూలై 14( ప్రజాజ్యోతి)
ఆసిఫాబాద్ ఎగువ ప్రాంతంలో ఉధృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులలో వరద నీరు విపరీతంగా చేరడం జరుగుతుంది ఇదే విధంగా వరద కొనసాగితే మన జిల్లాలో ఉన్నటువంటి అడా ప్రాజెక్టు యొక్క గేట్లను ఏ క్షణమైనా ఎత్తే అవకాశం ఉన్నందున దిగువన ఉన్న ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలియజేశారు జిల్లా ప్రజలు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేశారు, అదేవిదంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేశారు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలని మరియు జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి ప్రజలు వాగులు పొంగే రహదారుల్లో ప్రయాణాలు మానుకోవాలని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావొద్దని ఆయా ప్రాంతాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు జిల్లాలో 24 గంటల పాటు పెట్రో కార్స్, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని, ప్రాణహిత నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని నది దగ్గరకు ఈతలకు వెళ్ళరాదని సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి వెళ్లరాదని ఎస్పీ సూచించారు గ్రామాలలో చెరువులు కాలువల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి వాగుల వద్దకు వెళ్లకుండా చూడాలని వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్ లైవ్ జాకెట్స్ వెంట ఉంచుకోవాలని ఎలాంటి ప్రమాదం ఎదురైనా




ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పోలీసు అధికారులకు సిబ్బందికి సూచించారు జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్ బారిగేడ్స్ హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్ లను,మరియు ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు వర్షాలలో విద్యుత్ స్థంబాలకు ఎర్తింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం ఉందని జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా వారిని జాగృతం చేయాలని అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు బారి వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంపు విజయవంతం

రామకృష్ణాపూర్, జూలై 14( ప్రజాజ్యోతి)
రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మంచిర్యాల మ్యాక్స్ కేర్, రాఘవేంద్ర పిల్లల హాస్పిటల్ వారి అందించడానికి ముందుకు వచ్చిన మ్యాక్స్ కేర్, రాఘవేంద్ర హాస్పిటల్ వారిని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డు ఇవ్వడం జరిగిందని, కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ సంవత్సరంలో 12





సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ హాజరయ్యారు. క్యాంపు నందు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తేజస్విని, క్రిటికల్ కేర్ అనేస్తీసియా డాక్టర్ నాగరాజు, పిల్లల వైద్య నిపుణులు ఏం సతీష్ కుమార్, స్త్రీల వైద్య నిపుణులు జి లక్ష్మి, జనరల్ సర్జన్ ఎన్ శ్రీకర్ లు పాల్గొని దాదాపు 700 మందికి ట్రీట్మెంట్ అందించారు. అనంతరం అబ్దుల్ అజీజ్,ఎస్ఐ జి రాజశేఖర్ లు మాట్లాడుతూ వర్షాకాల సమయంలో ప్రజలకు ఎంతో అవసరమైన వైద్య సేవలు దాదాపు లక్ష రూపాయల విలువైన మందులు ఉచితంగా సార్లు మ్యాక్స్ కేర్ హాస్పిటల్ లో ఓపి ఫీజ్ తీసుకోవడం జరగదని తెలియజేశారు.అనంతరం కార్యక్రమంలో వైద్య సేవలు అందించిన డాక్టర్స్ మాట్లాడుతూ రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి వేదికను ఇచ్చిన తవక్కల్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సేవలు పొందిన ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన తవక్కల్ పాఠశాల యాజమాన్యానికి, మాక్స్ కేర్ హాస్పిటల్, రాఘవేంద్ర హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఆర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళి కృష్ణ

రామకృష్ణాపూర్, జూలై 14( ప్రజాజ్యోతి)
ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళి కృష్ణ సూచించారు. ఆదివారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ లో వార్డ్ కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ తో కలిసి కమిషనర్ వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా జ్యోతి నగర్ లోని కొన్ని ఇండ్లను సందర్శించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఇంటిలోని పాత వస్తువులలో,పూల కుండీలలో నీరు నిల్వ ఉ ండకుండా చూసుకోవాలని నీటి ట్యాంకుల్లో బావిలో బ్లీచింగ్ పౌడర్ వేసుకోవాలని అవగాహన కల్పించారు.అవకాశం ఉంటే కొంతమందికి బ్లీచింగ్ పౌడర్ అందజేయాలని వార్డ్ కౌన్సిలర్ కమిషనర్ ను కోరగా అందజేస్తామని



తెలిపారు. అనంతరం రెండో వార్డ్ పరిధిలోని రామాలయం చౌరస్తా, బస్ స్టాప్, మెయిన్ రోడ్ ఏరియాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుధాకర్ రోడ్డు పక్కన గల బస్టాప్ ఏరియాలో గల పలు సమస్యలను కమిషనర్ మురళీకృష్ణకు వివరించగా పక్కనే ఉన్న సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ ను సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త వెంకటలక్ష్మి, ఆర్పి ముంతాజ్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపి ణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఆదిలాబాద్ బ్యూరో జూలై 14, (ప్రజా జ్యోతి)
భీంపూర్ మండలంలోని కరంజి టి గ్రామంలో నిర్వహించిన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ హాజరయ్యారు. దీనికి ముందుగా గ్రామంలోని హాసేన్ హుసేన్ దేవ స్థానాన్ని దర్శించు కున్నారు. గ్రామానికి విచ్చిన



ఎమ్మెల్యే కి గ్రామస్తులు ఘనం గా స్వాగతం పలికారు. అనం తరం శాలువాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా భీంపూ ర్ మండలంలోని ఆయా గ్రామా లకు చెందిన 6 మంది లబ్ధిదా రులకు రూ. 1,38,000/- ల విలువ గల ముఖ్యమంత్రి స హాయనిధి ఆర్థిక సహాయం చె క్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ముందు గా గ్రామస్తులకు మోహర్రం శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు వరకు సీ ఎంఆర్ఎఫ్ చెక్కులను కేవలం కేసీఆర్ బొమ్మ ఉందని ఆపి పే ద వారికి ఇబ్బంది పెట్టారని, అదేవిధంగా త్వరలోనే కరంజి గ్రామానికి అద్భుతమైన రోడ్డు నిర్మాణం కూడా జరుగుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగయ్య, మాజీ జడ్పీటీసీ సుధాకర్, మాజీ ఎంపిపి సంతోష్, మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ సర్పం చ్ లింబాజి, కల్చప్, మహేందా ర్, రౌఫ్, ఉల్లాస్ పటేల్, నారా యణ, ఆఫ్రోజ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పా ల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ఉద్యమంలా సన్నద్ధం కండి

### ఈ సారి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా
### నమ్ముకుని పార్టీ లోకి వచ్చిన వారికి ఎళ్లవేళలా అండగా ఉంటాం
### హస్తం పార్టీని అందరం కలిసి బలోపేతం చేసుకుందాం
### కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెం బ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో జూలై 14, (ప్రజా జ్యోతి)
స్థానిక సంస్థల ఎన్నికలకు ఒక ఉద్యమంలా సన్నద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెం బ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపు



నిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దామని, తన నా యకత్వాన్ని నమ్ముకుని వచ్చిన కౌన్సిలర్ లందరికీ హృదయ పూర్వకంగా స్వాగతం పలుకు తున్నానని, ఎల్లవేళలా అండ గా ఉ ంటానని తెలిపారు. పట్ట ణంలోని ప్రజాసేవా భవన్ క్యాం పు కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకులు, కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అం దరం కలిసికట్టుగా కృషి చేద్దా మని పిలుపునిచ్చారు. అనుస రించాల్సిన వ్యూహాలపై శ్రేణుల కు దిశా నిర్దేశం చేశారు. ఆదిలా బాద్ బిడ్డల్లో త్యాగగుణం ఉం దని కంది శ్రీనివాసరెడ్డి అన్నా రు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఖచ్చితంగా ఉంటుందని భరో సా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదన్నారు. తాను కాంట్రాక్టర్ల మనిషిని కాదని, పేదల మనిషినని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వా ర్డులు మనమే గెలవాలన్నారు. పాయల్ శంకర్, జోగు రామన్న ఇద్దరూ ఒక్కటేనని, వారివురు కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ ను గద్దె



దించాలని కుట్ర చేస్తు న్నారన్నారు. కానీ వారు తీసిన గోతిలో వారే పడతారన్నారు. వారు అడిగితే వైస్ చైర్మన్ పద విని జహీర్ రంజానీ విసిరేసి వ స్తుండేనన్నారు. నోటి కాడి కూ డు లాక్కోవాలని రెండు పార్టీల వారు చూస్తున్నారన్నారు. అవి శ్వాస తీర్మానం తర్వాత ఆది లాబాద్ ప్రజలకు ఏవి పాలు ఏవి నీళ్లో తెలుస్తాయన్నారు. తనకు అవినీతి రాజకీయాలు తెలియదన్నారు. తాను ఉన్నం తవరకు సేవా కార్యక్రమాలు కొ నసాగుతాయన్నారు. స్థానిక ఎన్నికల కు సిద్ధంకావాలని, వారిని గెలిపించుకునే బాధ్య తను తాను తీసుకుంటానని భరోసిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయ కులు, కౌన్సిలర్లు, నియోజక వర్గంలోని పలు గ్రామాల కార్య కర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేత కంది క్యాంపు కార్యాలయం వద్ద బిజెపి నేతల ఆందోళన

### చదరగొట్టిన పోలీసులు

ఆదిలాబాద్ బ్యూరో జూలై 14, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచా ర్జ్ శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యా లయం వద్ద బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు. దీంతో పో లీసులు రంగ ప్రవేశం చేసి వారి



ఆందోళన ను చెదర గొట్టారు. ఇటీవల టిఆర్ఎస్ పార్టీకి చెం దిన మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో ఆయ నను వైస్ చైర్మన్ నుంచి తొల గించాలని పలువురు బిఆర్ఎ స్ పార్టీ కౌన్సిలర్లు నిర్ణయించా రు. ఈ మేరకు పలువురు కౌన్సి లర్లు అవిశ్వాస తీర్మానం పై కలె క్టర్ కు నోటీస్ అందజేశారు. ఈ మేరకు ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ లో వైస్ చైర్మన్ పై అవి శ్వాస తీర్మానం ను ఈనెల18 న నిర్వహించేందుకు జిల్లా కలె క్టర్ తేదీని ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం లో తాము ఎలాగైనా గెలుపొం దాలని భావించిన కాంగ్రెస్ నా యకులు బీజేపీ కి చెందిన 25వ వార్డు కౌన్సిలర్ పిన్నా వార్ రాజేష్ ను కిడ్నాప్ చేసి, తమ పార్టీలో చేర్చుకుంటున్నా రని బీజేపీ నేతలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాల యం సమీపంలో ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలు సుకున్న పోలీసులు పెద్ద ఎత్తు న కంది కార్యాలయం కు చేరు కున్నారు. దీంతో పోలీసులు, బిజెపి నేతల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బిజెపి నేతలు కాంగ్రెస్ కంది శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం వద్దకు వెళ్లి తమ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.పోలీసులు వారిని వా రించడంతో బిజెపి నాయకుల కు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్. జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్, టూ టౌన్ సిఐలు, ప్ర త్యేక పోలీస్ ఫోర్స్ తో వచ్చి నేతలను అడ్డుకోవడంతో పో లీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, స్థానిక ఆర్ ఎస్ గార్డెన్ వద్ద బైఠాయించా రు. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి పార్టీ ఫిరాయింపు లకు పాల్పడుతూ ఇతర పార్టీ కౌన్సిలర్లను తమ పార్టీలో చే ర్చుకునేందుకు కుట్రలు చేస్తు న్నారని ఆరోపించారు. ఈ క్ర మంలో పోలీసులు ఆందోళన కారులను చెదర గొట్టడంతో బిజెపి ఎమ్మెల్యే పాయల శంక ర్ తనయుడు పాయల శరత్, బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మా నందం, పలువురు ఆ పార్టీ కౌన్సిలర్లు పోలీసులు తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినా దాలు చేయడంతో పాటు డి ఎస్పీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్య క్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి పోలీసులు తొత్తుగా వ్య వ హరిస్తున్నారని విమర్శించా రు. ఇది ఇలా ఉంటే తమ 25వ వార్డు కౌన్సిలర్ పిన్నావార్ రాజే ష్ ను అలియాస్ దొడ్డన్న ను కిడ్నాప్ చేసి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఆయన తండ్రి పోలీసులకు ఫిర్యాదు కూడా చేయడం గమనార్హం.

## ఆదిలాబాద్ లో బిజెపి కౌన్సిల ర్ పార్టీ ఫిరాయింపు హై డ్రామా

ఆదిలాబాద్ బ్యూరో జూలై 14, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ పట్టణంలో ఓ కౌ న్సిలర్ పార్టీ ఫిరాయింపు ఆది వారం ఓ హై డ్రామాగా మారిం ది. ఆదిలాబాద్ మున్సిపల్ వై స్ చైర్మన్ జహీర్ రంజాని పై అవిశ్వాస తీర్మానం ఈనెల 18 న ప్రైవేశ పెట్టి తొలగించడానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు జి ల్లా కలెక్టర్ కు నోటీసు సైతం ఇ చ్చారు. అయితే ఈ నెల 18 న వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానం ప్రత్యేక సమావేశం నిర్వ హిం చేందుకు జిల్లా కలెక్టర్ అవకా శం కల్పించారు. అవిశ్వాస తీ ర్మానాన్ని ఎట్టి పరిస్థితుల్లో వీగి పోయే పరిస్థితి తీసుకు రావా లని కాంగ్రెస్ పార్టీ నేతలు పట్టు బడుతున్నారు. ఎలాగో నెగ్గాల ని బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేత లు పట్టుతో ఉన్నారు. ఇరు పా ర్టీలు పట్టుదలతో ఉ న్న ఈ నేప థ్యంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి ఆ వైస్ చైర్మన్ ను ఎట్టి



పరిస్థితుల్లో తొలగించాలని టిఆర్ఎస్ పార్టీ నేతలు బిజెపి నేతలతో విలాకత్ అయి అవి శ్వాసం కు తెరలేపారు. అయితే ఆయనను వైస్ చైర్మన్ గానే కొనసాగించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు కొనసాగి స్తోంది. పలువురు కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ నేతలు తమ పార్టీ లోకి లాక్కునే ప్రయత్నాలు ము మ్మరం చేశారు. ఇటీవల బిఆర్ ఎస్ కు చెందిన ఓ ఇద్దరు కౌన్సి లర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరి కొందరిని కాంగ్రెస్ పార్టీ లా క్కునే ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేప థ్యంలోనే పలువురు బిజెపి కౌన్సిలర్లను సైతం తమ పార్టీలోకి లాక్కునే ప్రయత్నాలు కొన సాగుతున్నాయి.ఇందులో భాగంగా తాజాగా ఆదివారం ఓ బిజెపి కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. 25 వ వార్డు కౌన్సి లర్ పిన్నావార్ రాజేష్ అలియా స్ దొడ్డన్న చేరిక ఒక హై డ్రామా గా మారింది. బిజెపి కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేప థ్యం లో బిజెపి నాయకులు పెద్ద ఎ త్తున కాంగ్రెస్ పార్టీ కి చెందిన నియోజకవర్గంలో ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి కార్యాల యాన్ని ముట్టడించారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావ రణం నెలకొంది. వెంటనే పోలీ సులు అక్కడికి చేరుకుని బిజెపి నాయకుల ఆందోళనను చెదర గొట్టారు. దీంతో పోలీసులు బిజె పి నాయకుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అక్కడే బైఠాయించి బిజెపి నాయకులు పోలీసులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. బలవంతంగా తమ కౌన్సిల ర్లను కాంగ్రెస్ పార్టీ నేతలు కిడ్నా ప్ చేసి పార్టీలో చేర్చు కుంటు న్నారని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు. ఇదిలా ఉండగా కాంగ్రె స్ పార్టీ కండువా కప్పుకున్న బీజేపీ కౌన్సిలర్ దొడ్డన్న కొద్ది సే పట్లోనే మళ్లీ బిజెపి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి తిరిగి బిజెపిలో చేరారు.

## ప్రజలకు సేవ చేసేందుకు ఆరోగ్యంగా ఉండాలి

నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)14 జులై:

–మల్లురవి కి శుభాకాంక్షలు తెలిపిన కూచుకుళ్ళ

లినాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్.మల్లురవి జన్మదినం సందర్భంగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు.ఆదివారం ఎంపీ మల్లురవి స్వగృహంలో పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు గత 30 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ప్రజలతో మమేకమై పనిచేస్తూ వస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించేందుకు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పనిచేసేస్తూ ముందుకు సాగాలని అన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గద్వాల కాంగ్రెస్ నాయకులు

గద్వాల జులై 14 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన నాగర్ కర్నూలు ఎంపీ తన



నివాసం హైదరాబాదులో డాక్టర్ మల్లు రవి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకటేష్ మరియు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్,ఇసాక్.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## అతుక్కున్న నాలుకకు జిల్లా ఆసుపత్రి లో శస్త్ర చికిత్స

–నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి)జులై 14:

లినాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో 18 సంవత్సరాల యువకుడికి అతుక్కున్న నాలుకకు ఆదివారము జిల్లా ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు.నాగర్ కర్నూల్ మండలానికి చెందిన చందు అనే యువకుడు పుట్టుకతోనే నాలుక అతుక్కుని ఉ



ండడంతో మాట్లాడలేని పరిస్థితిలో ఉండగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘును కలిసి యువకుడి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన డాక్టర్ రఘు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ గాయత్రి,డాక్టర్ భరద్వాజ్ లతో అతుక్కున్న నాలుకకు విజయవంతంగా సర్జరీ చేశారు.యువకుడికి సాధారణ జీవితాన్ని అందించి కుటుంబంలో సంతోషాన్ని నింపిన వైద్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ,బీజేవైఎం నాయకుల అక్రమ అరెస్ట్ గర్హనీయం: కార్పొరేటర్ శ్రవణ్

నేరేడ్ మెట్, జూలై 14, (ప్రజాజ్యోతి):

బీజేపీ,బీజేవైఎం నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్ట్ గర్హనీయమని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ అన్నారు. ఆదివారం



అబ్దుల్లాపూర్ మెట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను దృష్టిలో పెట్టుకొని నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బీజేపీ,బీజేవైఎం నాయకులు, కార్య కర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి, స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో కార్పొరేటర్, పోలీస్ స్టేషన్ కు వెళ్లి నాయకులను పరామర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... బీజేపీ, బీజేవైఎం నాయకుల అరెస్ట్ ను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలంటే ముఖ్యమంత్రికి భయం పట్టుకుందని అన్నారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. సంతోష్ కుమార్, గోపాలకృష్ణ, బిజెపి వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సెక్రెటరీ జహంగీర్, ఉపాధ్యక్షుడు జి. శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకుడు ఎం.సాయి కుమార్, బీజేవైఎం మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.సంతోష్ కుమార్ బీజేవైఎం డివిజన్ జనరల్ సెక్రటరీ కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సీఎం నిర్ణయం హర్షనీయం

జగదేవపూర్, జులై14(ప్రజాజ్యోతి):

గీతా కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు అని, గౌడ రక్షణ కవచం పథకం కింద కిట్లు పంపించడం హర్షనీయమని గౌడ సంఘం నాయకులు సాయిలు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గీతా వృత్తిని నమ్ముకొని గౌడలు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈత, తాటి చెట్లు ఎక్కుతున్న క్రమంలో చాలామంది ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన సంఘటనలు చాలా ఉన్నాయన్నారు. గీత కార్మికుల రక్షణ కోసం సీఎం రేవంత్ రెడ్డి గౌడ రక్షణ కవచం పథకం కింద ప్రతి గౌడ్ లకు కీట్టు అందిస్తామని చెప్పడం అభినందనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి గౌడ సంఘం గౌడ కులాస్తులమంతా రుణపడి ఉంటామని తెలిపారు.



# అక్రమంగా నా పంట పొలాన్ని నష్టపరచిన వారిపై చర్యలు తీసుకోండి

### అక్రమంగా దున్నిన పంట పొలాన్ని పరిశీలించిన మల్దకల్ పోలీసులు

గద్వాల జులై 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): మల్దకల్ మండల కేంద్రంలో ఎల్కూరుకు వెళ్లే దారిలో ఉన్న కురువ తిమ్మమ్మ కు,తిమ్మమ్మ భర్త నడిమింటి



తిరుమలేష్ కు సంబంధించిన భూమిలో సీడ్ పంట వేసుకున్నారు.అయితే ఇట్టి సీడ్ పత్తి పంట పొలాన్ని శనివారం మధ్య రాత్రి తెల్లవారితే ఆదివారం నడిమింటి పెద్ద మల్లన్న, నరసింహులు,రామ్ కుమార్, జయరాం రామ్,నర్సింహులు అనే ఈ వ్యక్తులు అక్రమంగా భూమి పైకి వచ్చి పంట భూమిని మధ్యరాత్రి ట్రాక్టర్ తో దున్నడం జరిగిందంటూ,ఇట్టి పంట పొలాన్ని దున్నిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్దకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు రైతులు తిమ్మమ్మ తిరుమలేష్.ఈ సందర్భంగా ఇట్టి భూమి రైతుల తిమ్మమ్మ మాట్లాడుతూ,మా తండ్రి కురువ రామన్న కు సంబంధించిన ఈ మూడు ఎకరాల భూమి మా నాన్న బాగా పరిష్కారానికి రావడం జరిగిందని ఇట్టి భూమి బాగా పరిష్కారాలలో భాగంగా 40 సంవత్సరాల క్రితం ఈ భూమి మా నాన్నకు రావడం జరిగిందని అన్నారు.ఆ తర్వాత మా నాన్న కురువ రామన్న తదనంతరం ఆయన కూతురు అయిన నాకు మూడు ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. సర్వే నంబర్ 97/ఏ పైకి/1 లో 1.10 గుంటల భూమి నా భర్త నడిమింటి తిరుమలేష్ పేరుమీద పట్టా భూమి కలదని,సర్వే నంబర్ 97/ఈ లో 1.20 గుంటల భూమి నా పేరు పై ఉన్నదని మరో 10 గుంటల భూమి మా పొలంలో కాలువలో పోయిందని ఆమె తెలిపారు.పైన తెలిపిన ఈ సర్వే నంబర్లలో ఉన్న భూమి మా పేర్లపై సుమారు రెండు సంవత్సరాల క్రితం పట్టా పాసుబుక్కులు మా పేరు పైకి వచ్చాయని ఆమె తెలిపారు. అయితే మా పొలం కు ఆనుకొని ఉన్న మా బంధువులు నడిమింటి పెద్ద మల్లన్న,నరసింహులు,రామ్ కుమార్,జయరాం, నరసింహులు తదితరులు కలిసి మాభూమి అక్రమంగా వస్తున్నారని తెలిపారు.పైన తెలిపిన ఈ వ్యక్తుల భూమి మా పొలంలో కలిసింది అని అక్రమంగా మా భూమి



పైకి రావడం,పదేపదే ఇబ్బందులు పెట్టడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు తిమ్మమ్మ మాట్లాడుతూ,మా భూమి మీ భూమి నీ సర్వే చేయిద్దాం ఒకవేళ మా పొలంలో ఎక్కువ వస్తే మీ పొలానికి ఆనుకొని ఉన్న మా భూమిలో ఇస్తాము అని చెప్పిన లెక్కచేయకుండగా మాపై కక్షగట్టి అక్రమంగా మా పొలమును లాక్కోవడానికి చూస్తున్నారని,శనివారం మధ్య రాత్రి మా పొలంలో వేసిన సీడ్ పత్తి పంటను అక్రమంగా దున్ని పంటను నాశనం చేశారని,లక్షల రూపాయలు నష్టం చేశారని, నన్ను నా భర్తను నా కుటుంబ సభ్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మా పొలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న మరియు మా పంట పొలమును అక్రమంగా దున్ని పంటను నాశనం చేసిన మరియు మా పొలంలో డ్రిప్పు పైపులను పగలగొట్టిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు నష్టపరిహారం కట్టించవలసిందిగా మల్దకల్ పోలీసులను ఆశ్రయించినట్లు ఆమె తెలిపారు.పైన తెలిపిన వ్యక్తుల నుంచి మాకు నష్టం వాటిల్లుతుందని,మాపై దాడులకు వస్తున్నారని ఇట్టి విషయంపై జిల్లా పోలీసు అధికారులు చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు రైతు తిమ్మమ్మ అప్పులు చేసుకొని సీడ్ పత్తి పంటను వేసుకుంటే రాత్రికి రాత్రే పంటను దున్ని నష్టం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు బాధితులు. మా భూమి విషయంలో మమ్ములను ఇబ్బందులు పెడుతున్న విషయం గురించి గత కొన్ని రోజుల క్రిందట జిల్లా ఎస్పీ కు,పోలీసు అధికారులకు కంప్లైంట్ చెయ్యగా ఇట్టి విషయంపై ఇద్దరూ కూడా భూమి సర్వే చేసుకుని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు కాకుండా చూసుకోవాలని పోలీస్ అధికారులు సూచించినప్పటికీ పోలీస్ అధికారుల మాట లెక్కచేయకుండగా మరల రాత్రికి రాత్రి మా పంట పొలాన్ని నాశనం చేయడం దౌర్జన్యానికి పాల్పడడం జరుగుతుందని జిల్లా పోలీసు అధికారులు ఇట్టి విషయంపై చర్యలు చేపట్టి అక్రమంగా భూమిని దున్ని న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

శనివారం మధ్య రాత్రి పంట పోలం దున్నినారని ఇట్టి విషయం పై ఫిర్యాదు అందడంతో మల్దకల్ పోలీసులు పంట పొలం దగ్గరికి వెళ్లి విచారణ చేపట్టినట్లు ఇదే విషయంపై మల్దకల్ పోలీసులకు వివరణ కోరగా తిమ్మమ్మ పంట పొలమును అక్రమంగా దున్నారని కంప్లైంట్ ఇచ్చిన విషయంపై పొలం దగ్గరికి వెళ్లి విచారణ చేశామని వాస్తవాలను గమనించినట్లు అక్రమంగా పొలమును దున్ని పంట నష్టం చేసిన వారిపై నలుగురిపై కేసు నమోదు చేసినట్లు మల్దకల్ పోలీసులు ఏ ఎస్ ఐ ఈశ్వర్ తెలిపారు.

## క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలి,

### అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి డా" సోలపోగుల స్వాములు,

కల్వకుర్తి జులై 14 ప్రజా జ్యోతి

క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు పేర్కొన్నారు.వచ్చే నెల 7వ తేదీ నుంచి రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ అథ్లెటిక్స్ ప్రధాన స్టేడియంలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు సంబంధించి జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలను ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సిబిఎం కళాశాల మైదానంలో అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని అన్నారు.నైపుణ్యం కలిగిన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా అథ్లెటిక్ అసోసియేషన్ తరపున ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. అండర్–14,16,18,20,బాలురు,బాలికల విభాగాల్లో నిర్వహించిన ఎంపికలో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని వారిలో నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్



ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యులు పరశురాం,పోలె అంజయ్య, స్వేరో నాయకులు తురాబ్, చంద్రశేఖర్,కొండల్,పీడీలు ప్రసాద్,జక్క రాజేందర్, సైదులు,మల్లేష్,రాజు,రాణి, ఉమాపతి,రామకృష్ణ,శ్రీశైలం, గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## 28 న మల్కాజిగిరి లో బోనాలు....

### బోనాల ప్రారంభ సూచికగా పురవీధుల్లో అమ్మవారి ఘటం ఊరేగింపు...

మల్కాజిగిరి, జూలై 14, (ప్రజాజ్యోతి):

మల్కాజిగిరి ఈ నెల 28 వ తేదిన ప్రారంభం కానున్న బోనాల జాతర పురస్కరించుకుని ఆదివారం మల్కాజిగిరి లోని పురవీధుల్లో మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాత మల్కాజిగిరి లో



అతి ప్రసిద్ధి చెందిన ఉజ్జయిని మహంకాళి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఘటం ఊరేగింపు జరిగింది. బోనాలు పండుగ ప్రారంభ సూచికగా ప్రతి యేటా ఘటం ఉరేగిస్తామని ఆలయ కమిటీ వెల్లడించింది. బాలరాజ్, అమ్మవారి ఘటం ఎత్తుకుని ఊరేగింపు జరిపారు. పాత మల్కాజిగిరి, బాలసరస్వతినగర్, ఎస్ పీ నగర్ , మల్కాజిగిరి చౌరస్తా, గౌతమ్ నగర్ , ఐఎన్ నగర్ తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఘటం ఊరేగింపు నిర్వహించి, తిరిగి ఘటం పాత మల్కాజిగిరిలోని అమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఈ ఊరేగింపు లో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పోతుల వినోద్ యాదవ్, జీడి. సంపత్ గౌడ్, పాండు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లొద్ది మల్లయ్య జాతరకు అనుమతులు ఇవ్వాలి

### తొలి ఏకాదశి.. లొద్ది మల్లయ్య దర్శనం రద్దు సరైంది కాదు

### పులుల సంరక్షణ పేరిట ఫారెస్ట్ అధికారులు నిషేధం

### హిందువుల మనోభావాలకు దెబ్బతీయటమే

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మండికారి బాలాజీ

నాగర్ కర్నూల్ జులై 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని తొలి ఏకాదశి నాడు ప్రారంభమయ్య లొద్ది మల్లయ్య జాతరకు భక్తులు దర్శించకుండా



,ఫారెస్ట్ ఉన్నత అధికారులు పులుల సంతాన ఉత్పత్తి పేరిట నిషేధించడం సరైంది కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మండికారి బాలాజీ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజు భక్తులు భక్తి శ్రద్ధలతో నల్లమల్ల అటవీ లోతట్టు ప్రాంతంలో స్వయంభుగా వెలసిన లొద్ది మల్లయ్య దర్శనానికి, ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం ఇది ముమ్మాటికి హిందువుల మనోభావాలకు దెబ్బతీయటమే అని మండికారి బాలాజీ ఆరోపించారు. కాగా సంబంధిత ఫారెస్ట్ అధికారులు లోతట్టు ప్రాంతంలో వెలిసిన సర్వేశ్వరం జాతరకు, అదే క్రమంలో బౌరాపూర్ జాతరకు ఆదాయం వనరులు ఉన్నందువలన ఆ దేవస్థానలకు అనుమతులు ఇస్తారు. అదే ప్రాంతంలో లోతట్టు ప్రాంతంలో వెలసిన లొద్ది మల్లయ్య ఆలయానికి ఎలాంటి ఆదాయం లేనందున ఫారెస్ట్ ఉన్నత అధికారులు పులులు సంచరించే ప్రాంతం, పులులు సంతాన ఉత్పత్తి ప్రదేశం అని ఎన్నో ఆంక్షల పేరుతో నిషేధించడం సరైనది కాదని ఆవేదన వ్యక్తపరిచారు. గత ఐదు సంవత్సరాల నుంచి లొద్ది మల్లయ్య జాతరకు ఫారెస్ట్ ఉన్నతాధికారులు భక్తులకు అడ్డుకోవడం సరైనది కాదని, ఈనెల 17వ తేదీన తొలి ఏకాదశి నాడు భక్తులకు లొద్ది మల్లయ్య ప్రాంతంలో ప్రవేశం లేదని ఉన్నత అధికారులు ప్రకటించడం హాత్యస్పదంగా ఉందని ఆయన మండిపడ్డారు. లొద్ది మల్లయ్య దర్శనానికి భక్తులకు ప్రవేశం కల్పించాలని, భక్తులకు దర్శనం కల్పించకపోతే హిందూ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మండి కారి బాలాజీ హెచ్చరించారు.



**అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకరించాలి**

ప్రతి ఏటా తొలి ఏకాదశి నాడు జరిగే లొద్ది మల్లయ్య జాతర కు భక్తులు ప్రవేశించకుండా, అడుక్కుంటున్న ఫారెస్ట్ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ చర్చలు జరిపి లొద్ది మల్లయ్య జాతరకు పర్మిషన్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని బిజెపి నేతలు హిందూ సంఘాల నేతలు కోరారు

**నేడు ఫారెస్ట్ అధికారులతో చర్చలు జరుపుతాం: బిజెపి నేతలు**

నేడు ఉదయం 10 గంటలకు ఫారెస్ట్ ఉన్నత కార్యాలయంలో డీఎఫ్ రోహిత్ గోపిడితో లొద్ది మల్లయ్య జాతరపై భక్తులకు ప్రవేశం కల్పించాలని ఉన్నత అధికారులతో చర్చలు జరుపుతున్న నేపథ్యంలో హిందూ బంధువులు పెద్ద ఎత్తున అచ్చంపేట పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయానికి తరలి రావాలని రాష్ట్ర నాయకులు బాలాజీ గంగిశెట్టి నాగరాజు భక్తులకు పిలుపునిచ్చారు

## ప్రాజెక్టుల నుండి నీళ్ళు వదిలి కరువు నుండి కాపాడాలి

తొగుట జూలై 14( ప్రజాజ్యోతి )

ప్రాజెక్టుల నుండి నీళ్ళు విడుదల చేసి కరువు నుండి రైతులను కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి లో ఎమ్మెల్యే సహకారంతో



ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను, వాటర్ క్యాన్లు, చెత్త బుట్టలను పంపిణీ చేశారు...ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో అలివి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వొచ్చిన రేవంత్ సర్కార్.. తెలంగాణ ప్రజలను డోఖా చేసిందన్నారు.కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రాజెక్టులలో పుష్కలంగా నీళ్లు ఉండేవని, కూడవెల్లి వాగు నిండు కుండలా ప్రవహించేదన్నారు.. ప్రాజెక్టు ద్వారా రామయంపేట, దుబ్బాక ప్రధాన కాలువల ద్వారా చెరువు కుంటల్లో కూడా నీళ్లు నింపడం జరిగిందన్నారు.. కేసీఆర్ మీద కక్ష కట్టి కాళేశ్వరం ప్రాజెక్టు పేరున దుష్ప్రచారం చేస్తున్నారన్నారు..ప్రాజెక్టులో సమస్య వొస్తే. కాఫర్ వాల్ ఏర్పాటు చేసి..నీటిని పైకి తరలించాలన్నారు. ఈ సంవత్సరం వర్షాభావం పరిస్థితులు ఏర్పడుతున్నాయని, నార్లు ముదిరి పోతున్నా నాట్లు వేసే పరిస్థితులు లేవన్నారు..ప్రభుత్వం వెంటనే స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కూడవెల్లి వాగుతో పాటు దుబ్బాక, రామయంపేట ప్రధాన కాలువల ద్వారా నియోజకవర్గంలోని వాగు వంకలు, చెరువు కుంటలను నింపాలన్నారు.తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ ప్రాజెక్టుల క్రింద చెరువు, కుంటలకు పూర్తిస్థాయిలో నీళ్లు పారించడానికి కాలువలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదన్నారు. కేసీఆర్ రైతుబంధు ద్వారా ఎకరాకు ఏడాదికి 10 వేలు ఇస్తే..రైతు భరోసా ద్వారా 15 వేలు ఇస్తామని..ఇంతవరకు ఇవ్వడం లేదన్నారు..పెట్టుబడుల సమయంలో ఇస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు..ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, విద్య, ఆరోగ్య వ్యవస్థలు అగమై పోయాయన్నారు..నాడు రేవంత్ రెడ్డి సర్కారు కోసం పనిచేసిన నిరుద్యోగులు నేడు నిజం తెలుసుకొని పోరాటం చేస్తున్నారన్నారు..వర్షాకాలంలో కలుషిత నీటి ద్వారా జబ్బుల బారిన పడే అవకాశం ఉందని, సురక్షిత తాగునీరు సేవించాలన్నారు..అనంతరం ఇటీవల పిడుగుపాటుకు గురై మరణించిన కదారి శ్రీశైలం కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలువేరి రాజిరెడ్డి, తగరం అశోక్, చెరుకు లక్ష్మారెడ్డి, నాయకులు సుతారి రమేష్, మంగ నర్సింలు, మంగ యాదగిరి, పబ్బతి వెంకట్ రెడ్డి, నందారం నరేందర్ గౌడ్, చిక్కుడు రమేష్, స్వామి గౌడ్, సుతారి రాములు, రాంబాబు, యెన్నం కొండల్ రెడ్డి, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నంగునూరు ప్రజాజ్యోతి :

నంగునూరు మండలం నర్మెట గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ 2005–2006.బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము నర్మెట గ్రామంలో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ 18 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు. మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమని అన్నారు. మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంటామని తెలియజేశారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ



విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. విద్యార్థులదరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,2005–06 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఓసి తాగాలంటే వంద ఉండాలి...!

# సారా తాగాలంటే బీస్ రూపాయి బస్ హోత...!

- ఒక్క గుల్ల అయినా సరే ఒక గిలాస తాగాల్సిందే...?
- నాటు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలు అవుతున్న యువకులు
- మండల కేంద్రంలో రాత్రి లేదు, పగలు లేదు నాటు సారా లభించును..
- నిఘ పెట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో..
- నాటసార బందు పెట్టండి నా భర్తకు ప్రాణం పోయండి సార్..





పర్వతగిరి, జులై 14 (ప్రజాజ్యోతి) వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలంలోని పగలు రాత్రి అనే తేడా లేకుండా వాహనాల ద్వారా అక్రమంగా తరలించి విక్రయాలు జరుగుతున్నప్పటికీ నిఘ పెట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడంలేదని ఆరోపణలు, మండలా వ్యాప్తంగా వస్తున్నాయి. గ్రామాలు, తండాల్లో నాటు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలు అవుతున్న యువకులు. మండల కేంద్రంలో రాత్రి పగలు తేడా లేకుండా నాటు సారాకు బానిసలై ఒళ్ళు ఇల్లు మరిచి పోయే విధంగా తాగి రోడ్లపై పడిపోయి అక్కడే నిద్రిస్తున్నారు. నాటు సారా అమ్మకాలు నిర్వహించేవారు మందు తాగాలంటే వంద రూపాయలు ఉండాలి సారా తాగాలంటే 20 ఉంటే సరి పోతుంది అని వచ్చే కస్టమర్ల ఆలోచన విధానాలను మళ్లించి మరి నాటు సారా అమ్మకాల నిర్వహిస్తున్నారు.

**వివిధ రకాలుగా తయారుచేసున్న నాటుసారా....**

తాగుడుకు బానిసలైన చిన్న భిన్నమైయి విచ్చిన్నమైన కుటుంబాలు మరెన్నో నాటు సారా తయారీకి బెల్లం తో పాటుగా పట్టికి, యూరియా, అమోనియా, నాగా స్వరం బిల్లలు, టాబ్లెట్స్ ఇవే కాకుండా కొన్ని రసాయనాలు విష పదార్థాలను కలిపి తయారు చేయడంతో అలా తయారైనటువంటి నాటు సారాను సేవించిన వ్యక్తులకు ఊపిరితిత్తులు పాడవటం క్యాన్సర్, అల్సర్ వంటి మరి ఎన్నో సమస్యలకు దారితీస్తున్నాయి. నాటు సారా బహిరంగానే విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైంజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో పుష్కలంగా నాటు సారా లభించడంతో అధిక మొత్తంలో సేవించి అనారోగ్య పాలవుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం గుడుంబా విక్రయలు జరిపే వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయమని చెబుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు.

**మళ్ళీ మొదలైంది..**

గుడుంబా మళ్లీ గుప్పుమంటోంది. గ్రామాలు, తండాల్లో సారా యథేచ్ఛగా తయారవుతోంది. సారా తయారీ తండాల్లో కుటీర పరిశ్రమగా మారింది. అనేకమంది జీవనోపాధిగా మార్చుకుంటున్నారు. అదేవిధంగా నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక రవాణా జోరుగా సాగుతోంది. ప్రతి రోజూ లక్షల్లో విక్రయాలు సాగుతున్నాయి. ప్రధానంగా గిరిజన తండా ప్రాంతంలో గుడుంబా తయారీ చేసి గ్రామాలకు విక్రయాలు చేస్తున్నారు. కొన్నాళ్ల పాటు పర్వతగిరి మండల కేంద్రంలో సారా తయారీ, విక్రయాలు తగ్గినా ఇటీవల పెద్దఎత్తున సాగుతోంది.

**నల్లబెల్లం, పటిక జోరుగా రవాణా**

మండలం లోని వివిధ ప్రాంతాలకు నల్లబెల్లం, పటిక జోరుగా రవాణా అవుతోంది. వరంగల్ నుంచి వివిధ మార్గాల్లో మండల కేంద్రానికి, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి సారా తయారీదారులకు వెళ్తోంది. అధికారుల కన్నుగప్పి బైక్‌లు, ఆటోల్లో సారా తీసుకెళ్తున్నారు. అదేవిధం గా నల్లబెల్లం విషయంలో ఆంక్షలు ఉండడంతో తెల్లబెల్లా న్ని కిరాణా దుకాణాల్లో కొనుగో లు చేసి దాని ద్వారా సారా తయారు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అన్ని గ్రామాల్లో పోలీసులు కవాత్ నిర్వహించారు ఆ సమయంలో కొంతమేర నాటు సారా తయారీ నియంత్రణలో ఉంది.

**మద్యం విక్రయాలపైనే దృష్టి**

నాటుసారా తయారీ, విక్రయాలను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారు. మద్యం విక్రయాలపైనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే అడపాదడపా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అంతేతప్ప నల్లబెల్లం, పటిక రవాణా, సారా తయారీ విషయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడంలేదు. దీంతో సారా తయారి, విక్రయాలకు అడ్డులేకుండా పోయింది. దీంతో మండలంలో అనేకమంది కూలీ పనులు బంద్ చేసి నాటుసారా తయారుచేస్తూ ఉపాధి పొందుతున్నారు. తయారు చేసిన సారాను ప్యాకెట్లలో నింపి పట్టణాలకు తరలించి విక్రయిస్తున్నారు. ఎక్కువగా కార్మికులు, పేదలు నివసించే ప్రాంతాల్లో విక్రయాలు జరుపుతున్నారు. దీంతో తాగిన వారు ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు.

**నాటు సారా వ్యాపారస్తులు రాజ్యమేలుతున్నారు..**

నిఘా పెట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో నాటు సారా వ్యాపారస్తులు మండలంలో రాజ్యమేలుతున్నారు. పోలీస్ శాఖ అధికారులు నాటు సారా స్థావరాలపై దాడులు ఎందుకు నిర్వహించడం లేదు. దాడు నిర్వహించినప్పుడు కేసులు ఎందుకు పెట్టడం లేదు. అని తీవ్రమైన అపోహాలు మండల ప్రజలకు వస్తున్నాయి. గిరిజన గ్రామాల్లో నాటు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలైన కొన్ని కుటుంబాలు అనారోగ్యం పాలై చిన్నాభిన్నమై విచ్చిన్నం అవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అధికారులు నాటు సారా విక్రయాలు అరికట్టాలని మండల కేంద్రంతో పాటు తదితర గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## మంగళవారం రోజు నిర్వహించే ముదిరాజ్ సంఘాల ర్యాలీని విజయవంతం చేయాలి

*మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు నిరటి వెంకన్న ముదిరాజ్



పర్వతగిరి, జులై 14 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండలంలో ఉన్న అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం ,కుల పెద్దలు, ముదిరాజ్ కుల సభ్యులు ,ముదిరాజ్ మహిళా సొసైటీ సభ్యులు, మహిళ నాయకురాలు, ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, సభ్యులు, ముదిరాజ్ యూత్ నాయకులు అందరూ కలిసి 16 తేది మంగళవారం రోజు అల్లూరి సీతారామ రాజు సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తో వెళ్లి మన హక్కుల వినతి పత్రాలు ఎమ్మార్వో కు అందజేయడం జరుగుతుంది. కావున అందరూ రాగలరని పర్వతగిరి మండలం గ్రామం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు నిరటి వెంకన్న ముదిరాజ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ ఎన్ఆర్ఐ కన్వీనర్ శాంతబోనా రాజ్ కుమార్ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమన్న ముదిరాజ్, మహాసభ వరంగల్ జిల్లా కార్యదర్శి నిరటి సదానందం ముదిరాజ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ యూత్ కార్యదర్శి గుండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజీపీ బండి శివకుమార్‌ను సన్మానించిన మిత్రులు



నెక్కొండ జూలై 14 (ప్రజా జ్యోతి) విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నెక్కొండ మండల కేంద్రంలో తనవంతు క్రియాశీల పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సుల తో తక్కువ సమయంలోనే యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుర్తింపు తెచ్చుకొని చిన్న వయసులో నర్సంపేట నియోజకవర్గం లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో ఏజీపీగా నియమించబడ్డ బండి శివకుమార్ ఆయన తోటి మిత్రులు నెక్కొండ మండల కేంద్రంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపుతూ రానున్న రోజుల్లో అత్యున్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు బూరుగు నరేష్ బోళ్ల రంజిత్ యాదవ్ సింగం అరుణ్ కంధిక ప్రవీణ్ ఈదునూరీ హరీష్ గంద్రకోట నరేందర్ కూస విజేందర్ మార్క రాజు నాకిరెడ్డి కుమారస్వామి మంచినీళ్ళ రణధీర్ ఈదునూరీ కృష్ణ మోతే విక్కి హైఫై సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పెద్దన్నగా చిలువేరు సమ్మన్న..

- పదవులు లేకున్నా పేదల పట్ల ప్రేమ
- ఆపదలో నేనున్నానంటూ అడుగు వేస్తున్న సమ్మన్న



కేసముద్రం, జూలై 14( ప్రజా జ్యోతి): కేసముద్రం పట్టణంలోని జమలాపురంలో ఆదివారం పోరండ్ల సునీత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సునీత భర్త వీరన్న కుమార్తె రాజ్యలక్ష్మి కుమారులు రాజవర్ధన్ లను పరామర్శించి సునీత ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ మేరకు 50 కేజీల బియ్యం రూ.2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఆయుర్ ఖాన్ మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రంలో ఏ కుటుంబంలోనైనా సరే ఆపదలో ఉన్నారని తెలిస్తే వెంటనే అక్కడికి చేరుకొని ఆ కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం గొప్ప మనసుకు నిదర్శనం అని ఇలా ఏ పదవులు లేకపోయినా పేద కుటుంబాలకు అనాధలకు ఆపదలో ఉన్నవారికి వృద్ధులకు ఆపద ఉందని వారి ఇంటి కడుపు తొక్కితే చాలు వెనక ముందు ఆలోచించకుండా సహాయం చేసే ఉన్నత వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు గండి విజేందర్ ,కొండేటి కళాధర్, మాజీ వార్డు సభ్యులు బానోత్ బాలు నాయక్, జల్లంపల్లి సుధాకర్, మిట్ట గడుపుల జలంధర్, జల్లంపల్లి శ్రీకాంత్, మచ్చ వెంకటేష్, ఈదుల బిక్షపతి, మోరపాక సామిల్, ఈదుల ప్రభాకర్, కమలమ్మ, ఆశా కార్యకర్తలు మణి ,ప్రియాంక, అ మ్మి ,సునీత ,శైలజ, క్రీస్తు మని, సోమమ్మ, బచ్చల వెంకటయ్య ,వెంకటమ్మ, మచ్చ శోభ తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ సెంటర్ల విచ్చలవిడి తనం

పర్వతగిరి, జులై 13 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని బిర్యానీ సెంటర్ల నిర్వాహకులు పర్వతగిరి నుండి నెక్కొండకు వెళ్లే రహదారి పక్కన డంపింగ్ యార్డ్ ఉండడం వలన బిర్యానీ వ్యర్థాలను నడిరోడ్డు మీద పారేయడం వల్ల రోడ్డుమీద నుండి వెళ్లే రైతులకు, వాహనాదారులకు ప్రమాధకరంగా మారింది. కాస్త ఏమరుపాటుగా వ్యవహరిస్తే వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే విదంగా పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. ఎలాంటి అనార్థం జరకముందే బిర్యాని సెంటర్ల మీద తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులు, వాహనదారులు కోరుతున్నారు.



# ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



రాయపర్తి మండలం జులై 14 ప్రజా జ్యోతి. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ముదిరాజుల చిరకాల వాంఛ అయిన బి .సి .డి గ్రూపు నుండి బీసీ ఏ కి మార్చే ప్రక్రియలో తెలంగాణ గవర్నమెంట్ కు ముదిరాజ్ మహాసభ తరుపున పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. జులై 15 నుండి 20వ తారీకు వరకు ప్రతి మండల కేంద్రంలో రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విన్నవించడం జరుగుతుంది..కార్యక్రమములో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు అధ్యక్షులు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ మరియు జిల్లా సొసైటీ డైరెక్టర్ చెవ్వు కాశీనాథ్ ముదిరాజ్ మండల టి.అర్.ఎం.ఎస్.అధ్యక్షులు ముద్ర బోయిన సుధాకర్ ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు షాపురం సాయిలు మరియు మైలారం సొసైటీ అధ్యక్షులు బోయిన కుమార్ జగన్నాథ్ పల్లి సొసైటీ అధ్యక్షులు నార బోయిన యాకయ్య ముదిరాజ్ బురహాన్ పల్లి సొసైటీ అధ్యక్షులు జంగిలి నరేష్ ముదిరాజ్ గన్నారం సొసైటీ అధ్యక్షులు గూడెల్లి వెంకటయ్య ముదిరాజ్ కుక్కల రాములు ముదిరాజ్ రామ్మూర్తి ముదిరాజ్ గొడుగు యాకయ్య ముదిరాజ్ ముద్రబోయిన బిక్షపతి బోయిని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

*ఎన్.యు.జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్



వరంగల్ సిటీ,జూలై14 (ప్రజాజ్యోతి) సమాజంలో నెలకొని ఉన్న అపరిష్కృత సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఉపాధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జే.యూ) అఫిలియేటెడ్‌టూ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్- ఇండియా(ఎన్ యూజే-ఐ)వరంగల్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఆదివారం వరంగల్ నగరానికి విచ్చేసిన (ఎన్.యూ.జే (ఐ)) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం, టీ.ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, కోశాధికారి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఎన్నో సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటికి పరిష్కారం చూపడం,తద్వారా సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేయడమే లక్ష్యంగా యూనియన్ పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి



కేసముద్రం, జూలై 14 ( ప్రజాజ్యోతి): జూలై 18న కురవిలో జరిగే సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. దేశ జాతి సంపదలైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను దోచుకుంటుందన్నారు. సంస్కరణ పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కురవి లో జరిగే జిల్లా నిర్మాణ కౌన్సిల్లో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు గారు హాజరవుతారని తెలిపారు. కావున వివిధ మండలాల కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరై నిర్మాణ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రపు మండలంగా ఇనుగుర్తి

- మండలం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఏర్పడని కార్యాలయాలు
- ప్రభుత్వాలు మారిన నేరవెరని ఇనుగుర్తి మండల ప్రజల ఆకాంక్ష
- ఉన్న తహాశీల్దార్ కార్యాలయానికి అధికారుల కరువు
- పక్క మండలంలో డిగ్రీ కాలేజీ వారం రోజుల ఎర్పాటు
- పక్క మండలంపై ఉన్న ప్రేమ ఇనుగుర్తి మండలం పై ఎందుకు లేదు
- ఇనుగుర్తి మండలం అంటే అంత చిన్న చూప..
- అనేక ఉద్యమాలతో సాధించిన మండలం మరో ఉద్యమానికి తేరలేపనుందా...?




ఇనుగుర్తి జులై 14(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడిన తర్వాత మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న ఇనుగుర్తిని మండలంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు అప్పటి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి మంత్రులకు అనేక వినతిపత్రాలు అందించిన ఫలితం లేకపోయింది.2016 లో కొన్ని నూతన మండలాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జివో జారీ చేసింది.జారీ చేసిన జివోలో ఇనుగుర్తి మండలం పేరు లేకపోవడంతో 2016లో చిన్నాల కట్టయ్య నేతృత్వంలో ఇనుగుర్తి మండల సాధన సమితిగా కమీటి ఏర్పాటు చేసుకోని ఉద్యమాన్ని ప్రారంభించారు.ఉద్యమంలో భాగంగా వంటావార్పు,రిలే నిరాహారదీక్షలు, పాదయాత్రలు, రాస్తా రోకోలు, వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసనలు,సెల్ టవర్ ఎక్కి దాదాపు 26 గంటలు భారీ వర్షంలో నిరసన చేశారు. ఉద్యమకారులపై అనేక కేసులు,బెదిరింపులు,అర్ధ రాత్రి నిరహర దీక్షను పోలీసులు బంగం చేసిన,అధికార పార్టీ నాయకుల పర్యటనలు ఉంటే ఉద్యమకారులను నిర్బంధించిన మండల సాధించమే లక్షంగా పెట్టుకొని ఎనాడు వెనుకడుగు వేయకుండా ఉద్యమాన్ని ఉదృతం చేయడంతో 2022 డిసెంబర్ నాలుగో తేదిన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇనుగుర్తి మండలంగా ప్రకటిస్తూ జివో జారి చేయడంతో ఉద్యమకారులు, మండల ప్రజలు సంబరాలు చేసుకున్నారు

**ప్రభుత్వ కార్యాలయాలు లేక పాత మండలం బాట...**

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఇనుగుర్తి మండలంలో తహాశీల్దార్ కార్యాలయం తప్ప ఇతర కార్యాలయాలు పోలిస్ స్టేషన్,మండల ప్రజా పరిషత్ కార్యాలయం,మండల పోస్టాఫీస్ కార్యాలయం,వ్యవసాయ అధికారి కార్యాలయం లేకపోవడంతో పాత నెల్లికుదుర్ మండలం లోని గ్రామాలు చిన్న నాగారం, చెట్లముప్పారం, మీట్య తండ, లక్ష్మీపూరం గ్రామాలు పాత మండలం బాట పడుతున్నారు.ఇనుగుర్తి,లాలుతండ,కొమటిపల్లి,పెద్ద తండ,పాత తండ, అయ్యగారి పల్లి,చీన్య తండ,కాసిరాం తండాలు ప్రభుత్వ కార్యాలయాలు లేక పాత మండలం అయిన కేసముద్రం బాట పడుతున్నారు.

**అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయా: దికొండ వెంకన్న.పిఎసిఎస్ చైర్మన్.కేసముద్రం**

ప్రభుత్వ కార్యలయాలైన పోలీస్ స్టేషన్,ప్రజా పరిషత్ కార్యాలయం,మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, మండల పోస్టాఫీస్ కార్యాలయంతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించే వరకు అద్దె భవనాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించాలి. గత రెండు వారాల క్రితం కేసముద్రం మండలంలో ప్రభుత్వ డిగ్రీ ఏర్పాటు చేసి భవనాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చిన పాలకులకు,ఇనుగుర్తి మండలంలో కార్యలయాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు.ఇనుగుర్తి మండలం అంటే అంత చిన్న చూప అని ఆవేదన వ్యక్తం చేశారు

**పోలిస్ స్టేషన్ లేకపోవడంతో యువత పేడదారి పడుతున్నారు:ఎస్ కె.యాకుబ్ పాషా**

మండల కేంద్రంలో పోలిస్ స్టేషన్ లేకపోవడంతో యువత పేడదారి పడుతున్నారు. గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్, పేకట వంటి వాటికి వేసనపరులై కుటుంబానికి భారంగా అవుతున్నారు. మండలంలో కార్యాలయాలు లేవు కాని ప్రభు త్వానికి ఆదాయాన్ని కల్పించే వైన్స్ ను ఎర్పాటు చేసి గల్లికో బెల్ట్ షాపులను తయారు చేశారు.పోలిస్ స్టేషన్ అందుబాటులో లేకపోవడంతో రేషన్ బియ్యం,నల్లబెల్లం వంటి అక్రమ దందాలు పెరుగుతున్నాయి. పోలిస్ స్టేషన్ ఎర్పాటు చేస్తే పై వాటిని అరికట్టవచ్చు

**కార్యాలయాలు ఏర్పాటు చేయకపోతే మరో ఉద్యమం తప్పదు: దార్ల భాస్కర్.మండల సాధన సమితి కో కన్వీనర్**

ఇనుగుర్తి మండలంగా ఏర్పడి 19 నెలలు అంటే దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదు.నామ మాత్రంగా గ్రామ పంచాయతీ భవనంలో తహాశీల్దార్ కార్యాలయానికి ఏర్పాటు చేసి అధికారులు లేకున్నా నామమాత్రంగా ఇంచార్జీ అధికారులతో సాగిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు,పాలకులు కార్యలయాలను ఏర్పాటు చేయాలి లేని ఎయెల మరో ఉద్యమం తప్పదు

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నాంపల్లి,జులై,14(ప్రజాజ్యోతి): మండలంలోని నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన కాటం వెంకన్నకు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ. 21,000 చెక్కు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం



సహాయనిధి పేదలకు వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలం బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సహిద్ గఫార్, గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్, మేకల రమేష్, షేక్ హుస్సేన్, చాన్ పాషా, గొర్ల అంజయ్య, పల్లె క్షత్రియ, సైదు సీన్, గుండెబోయిన రాములు, మేకల రాజు, ఉడుత శంకరయ్య, మల్లయ్య, ఏడుపుల సైదయ్య, ఆక ప్రభు, ఎడ్ల పెద్దులు, రాజవెల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాల పండగ

తుంగతుర్తి జులై 14 (ప్రజా జ్యోతి)



తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బట్టుగూడ ముత్యాలమ్మ తల్లికి ఆదివారం బోనాల పండగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి ఒక్క పొద్దు ఉన్న మహిళలు నియమనిష్టలతో ముత్యాలమ్మ తల్లికి బోనం వండి పసుపు కుంకుమలతో అలంకరించి పూలు వేపాకుల దండలను వేసి బోనం ఎత్తుకొని గుంపులు గుంపులుగా శివ సత్తు ల పూనకాలతో ఆటపాటలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు వెంట తీసుకుని వచ్చిన చీర సారేలని అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వర్షం కాలంలో కుటుంబం అంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ నృత్యాలు చేస్తూ సంతోషంగా డప్పు చప్పులతో బోనాల పండుగను నిర్వహించారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జులై 14 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లో ని కుమ్మరి వాడ,మరియు రైతు బజార్ లో,పోషమ్మ తల్లి మరియు,మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య,అతిథిగా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్





రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు,మాట్లాడుతు,పోచమ్మ మరియు,మైసమ్మల దీవెనలు భువనగిరి పట్టణ ప్రజలపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి పై ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్,చైర్మన్ పోతంషెట్టి వెంకటేశ్వర్ల. పోత్నక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్. సోమయ్య. యాట నాగరాజు. బిస్కుంట్ల సత్య నారాయణ తాడూరి బిక్షపతి. తదితరులు పాల్గొన్నారు

## చదువులో రాణించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




భువనగిరి,జులై 14(ప్రజాజ్యోతి)

హైదరాబాద్ లక్డికపూల్ లో ఎం,ఎస్,ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఎం,ఎస్,ఆర్ ఫౌండర్ శివా రెడ్డి ఆధ్వర్యంలో,పేద మరియు చదువులో,ప్రతిభ చూపించిన విద్యార్థులకు,స్కాలర్ షిప్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి కాకుండ ఇష్టపడి చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడి సమాజం లో ఉన్న పేద విద్యార్థుల ను ఆదుకోవాలని అన్నారు. అలాగే దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థుల కు సూచించారు. ఈ కార్య క్రమంలో,కో,ఫౌండర్ శిరిషా, డా. జివి. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే మందుల సామెల్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి జులై 14 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకులు మందుల సామెల్ జరుపుకుంటున్న తొలి జన్మదినాన్ని తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 75 కేజీల భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి,డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే గొప్ప నాయకులు మందుల సామెల్ అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలపై,అనుభవం గల సీనియర్ నాయకులు రాజకీయంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న,పార్టీలకు అతీతంగా సొంత క్యాడర్ గల గొప్ప నాయకులు మందుల సామేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, నల్లు రామచంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు



కొండ రాజు, దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్,వెంపటి మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, మిట్ట గడుపుల అనుఖ్,పులుగుజ్జ యాకయ్య, చిలకల వెంకన్న,సగ్గం నరసయ్య, కటకం వెంకటేశ్వర్లు,మండల పరిధిలోని వివిధ గ్రామాల కార్యకర్తలు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆధారాభిమానాలతో నియోజకవర్గంలో ముందుకు వెళతా:బీజేపీ రాష్ట్ర నాయకులు డా,, అంజి యాదవ్

కోదాడ టౌన్ జులై 14 ( ప్రజా జ్యోతి)

ప్రజల యొక్క ప్రేమనురాగాలు,ఆధారాభిమానాలతో





కోదాడ నియోజకవర్గంలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు వెళతానని బిజెపి రాష్ట్ర నాయకులు డా,, మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. గత సంవత్సరం జులై 14న మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమాన్ని ప్రధాన ఎజెండాగా ఎంచుకొని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఉన్న ప్రధానమైన సమస్యలపై గల మెత్తెందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేసి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ప్రజలు నన్ను ఎంతగానో ప్రేమించి ఆదరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామాలలో ప్రధాన సమస్యలపై సంబంధిత అధికారులతోటి,ప్రజా ప్రతినిధుల తోటి మాట్లాడి ఆ సమస్యలు త్వరగా పూర్తయ్యే విధంగా నా శాయశక్తుల కృషి చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే రోజులలో కోదాడ నియోజకవర్గం అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం కావున యువత ముందుకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండలానికి పోలీస్ బెటాలియన్ మంజూరు...

### పోలీస్ బెటాలియన్ కు 255 సర్వేనెంబర్ లో 144 ఎకరాలు
### గత 70 ఏళ్లుగా కబ్జాలలో 100కు పైగా పేద కుటుంబాలు ...
### ఉద్యమాలకు సిద్ధమవుతున్న లబ్ధిదారులు...
### బెటాలియన్ కు రాచకొండ భూములు కేటాయించండి

సంస్థాన్ నారాయణపురం, జూలై 14, (ప్రజాజ్యోతి) :

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి నూతనంగా పోలీస్ బెటాలియన్ మంజూరు చేశారు. ఈ బెటాలియన్ కోసం మండల కేంద్రం పక్కన రోడ్డుకు ఆనుకొని ఉన్న 255 సర్వేనెంబర్ లోని 144 ఎకరాల ప్రభుత్వ భూములను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ భూములలో గత 70 ఏళ్లుగా గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన 100 కుటుంబాలకు పైగా ప్రజలు కబ్జాలలో ఉన్నారు. వ్యవసాయం చేస్తూ పశువులు మేకలు గొర్రెలు మేపుతూ



జీవనం సాగిస్తున్నారు. రాళ్లూ రప్పలతో నిండిన ఈ గుట్టల భూములను లబ్ధిదారులు ఏళ్ల తరబడి చదును చేసి వ్యవసాయ యోగ్యంగా మార్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములలో ఉన్న లబ్ధిదారులకు కొందరికి పట్టాలకు మంజూరు చేసింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టి పాత పట్టాదారు పాసుబుక్కులను రద్దు చేసింది. కొందరికి మళ్లీ నూతన పాసుబుక్కులను ఇచ్చింది. మరికొందరికి నూతన పాసుబుక్కులు ఇవ్వకుండా తాత్సారం చేస్తూ వచ్చింది. లబ్ధిదారులు పాస్బుక్కుల కోసం సంవత్సరాల తరబడి మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు అధికారుల చుట్టూ తిరుగుతూ వస్తున్నారు. పలుమార్లు భూ సర్వేలు చేసి లబ్ధిదారులను గుర్తించారు. సాధారణ ఎన్నికలకు ముందు పాస్ బుక్కులు ఇవ్వడానికి కలెక్టర్ ఉత్తర్వులు సైతం తహసిల్దార్ కు పంపించారు. అయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వచ్చినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రెండు మూడు తరాలుగా ఈ భూములలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిర్ణయాలను మార్చడం సరి అయింది కాదని బాధితులు ఆరోపిస్తున్నారు.

**ఉద్యమాలకు సిద్ధం...**

**సిపిఐ పట్టణ కార్యదర్శి చిలువేరు అంజయ్య**

మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్ లో ఉన్న భూములను పోలీస్ బెటాలియన్ కు ప్రభుత్వం కేటాయించడం సరి అయింది కాదని సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నారు. బడుగు బలహీన వర్గాల చెందిన పేదలు ఈ భూములను నమ్ముకొని జీవిస్తున్నారని తెలిపారు. రాళ్లూరప్పలతో నిండిన ఈ గుట్ట భూములను ఏళ్ల తరబడి బాగు చేస్తూ వచ్చారని తెలిపారు. పేదలు చేసిన ఈ సేవలకు వెలకట్టలేమన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను తేవడం, నూతన పాసు బుక్కులు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

పోలీస్ బెటాలియన్ కు ఇవ్వడానికి రాచకొండలో చాలా భూములు ఉన్నాయని తెలిపారు. రాచకొండలో ఉన్న ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. వందల ఎకరాల మిగులు భూములు, ప్రభుత్వ భూములు తప్పుడు పద్ధతుల ద్వారా ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని ధ్వజమెత్తారు. అలాంటి భూములను పోలీస్ బెటాలియన్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదల భూములను పోలీస్ బెటాలియన్ కు కేటాయిస్తే చూస్తూ ఊరుకోబోమని, ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అంజయ్య హెచ్చరించారు.

**పోలీస్ బెటాలియన్ కు దరఖాస్తులు..**

పోలీస్ బెటాలియన్ కోసం 90 నుంచి 240 ఎకరాల భూములు కావాలని పోలీసు బెటాలియన్ ఉన్నతాధికారులు రాష్ట్ర డిజిపి సీఎస్లను కోరుతూ దరఖాస్తు చేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారులు హైదరాబాదు చుట్టూ 100 కిలోమీటర్ల పరిధిలో జాతీయ రహదారులకు దగ్గరలో భూములు కేటాయించాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు పంపినట్లు గా తెలుస్తుంది. అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఆయా మండలాల తహసిల్దార్లకు వివరాలు కోరుతూ ఉత్తర్వులు




పంపించారు. దీనితో సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్ లో 144 ఎకరాలు గుట్టలతో నిండిన ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిపినట్లుగా తెలిసింది. అందులో ఇప్పటికే 11 ఎకరాలు సింగిల్ విండోకు, మార్కెట్ కు కేటాయించారు. రెండున్నర ఎకరాల పరిధిలో గాంధీనగర్ తండా గిరిజనులు నివాసంటున్నారు. మిగిలిన భూములలో కొందరికి పట్టాలు ఇవ్వగా మరికొందరికి పట్టాలు ఇవ్వడానికి సిద్ధం చేసిన వివరాలను కలెక్టర్ కు నివేదించినట్లుగా తెలిసింది. ఈ భూములలో చాలా ఏళుగా లబ్ధిదారులు సేద్యం చేస్తున్నారని నివేదించినట్లుగా తెలిసింది.

**బాధితులకు న్యాయం చేస్తా...**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

ఇదిలా ఉండగా పోలీస్ బెటాలియన్ కు 255 సర్వే నెంబర్ భూములు కేటాయిస్తే అందులో ఉన్న లబ్ధిదారులకు ఇతర ప్రాంతాలలో భూములు కేటాయించి న్యాయం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో అన్నట్లుగా తెలిసింది. పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం కొంత అభివృద్ధి చెందుతుందని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడినట్లు తెలిసింది.

## ఘనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డిజన్మదిన వేడుకలు

మిర్యాలగూడ,జులై 14,( ప్రజా జ్యోతి ): ప్రజానాయకుడు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి తనయుడు సాయి ప్రసన్న హాజరై శుభాకాంక్షలు తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ నాయకులు 21 వార్డు ఇంచార్జ్ పాతూరి ప్రసాద్,45 వార్డు ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు రాగిరెడ్డి జగ్గారెడ్డి,వంకాయలపాటి చలపతిరావు ,గన్మెన్




రవీందర్ రెడ్డి, దండా ప్రభాకర్ రెడ్డి ,చెరుకూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్,బీరవెల్లి సతీష్ రెడ్డి, బొంగరాల కిరణ్,అప్పనబోయిన రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 20 వరకు అంగన్వాడిల్లో అమ్మమాట- బడిబాట కార్యక్రమం - ఐసిడిఎస్ పిఓ మమత

మిర్యాలగూడ, జూలై 14,( ప్రజా జ్యోతి ): మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశానుసారం ఈ నెల 15 నుండి 20 వరకు అమ్మ మాట- అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని,అంగన్వాడీలో పిల్లలను నమోదు చేయండి- వారి భవితకు పునాది వేయండి అనే నినాదంతో, ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించినట్లు మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్. మమత ఆదివారం విలేఖరులకు తెలిపారు. అంగన్వాడి సేవలలో ప్రీస్కూల్ విద్య ఒక ముఖ్య భాగమని, దీనిని సమాజంలో మరింత బలోపేతం చేయడానికి శిశు సంక్షేమశాఖ కొత్త ప్రీ స్కూల్ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలను ఈ నెల 15 నుండి 20 వరకు శాఖాపరంగా సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, కౌమార బాలికలు, స్వయం సహాయక సంఘాలు,గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు తల్లిదండ్రుల భాగస్వామ్యంతో నిర్వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను, ఆవరణలను పూర్తిగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో ఇసీసీఇ డే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించి ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యతను తల్లిదండ్రులు, గ్రామస్తులకు తెలియజేయాలని సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లను ఆదేశించడం జరిగింది.




## అక్రమ అరెస్ట్ ఖండిస్తున్నాం

-బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉప్పునూతల జగదీష్

భూదాన్ పోచంపల్లి, జులై 14 (ప్రజాజ్యోతి)

అక్రమ అరెస్ట్ చేయడం ఖండిస్తున్నాం అని బీజేవైఎం మండల అధ్యక్షుడు



ఉప్పునూతల జగదీష్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్ పర్యటన కారణంగా ముందస్తుగా పోచంపల్లి పోలీసులు బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, మండల్ ఉపాధ్యక్షుడు కొత్త నవీన్, టౌన్ ప్రధాన కార్యాదర్శి చిలువేరు నరేందర్ ని ఆదివారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. దినిని బీజేవైఎం కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## రజక సంఘం అధ్యక్షునిగా చేరాల నరసింహా ఎన్నిక

భూదాన్ పోచంపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా చీరాల నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చేరాల నరసింహ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గౌరవాధ్యక్షులు చేరాల లింగయ్య గౌరవ సలహాదారులు ఇబ్రహీంపట్నం రమేష్ చేరాల బుచ్చయ్య ఉపాధ్యక్షునిగా సైదుగాని లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శిగా చేరాల లింగస్వామి సహ కార్యదర్శి రామ చర్ల సందయ్య కోశాధికారి గోరుకంటి బాలయ్య డైరెక్టర్లు బండిరాల మల్లయ్య చేరాల అశోక్ నలగంటి చిన్న మల్లేష్ చేరాల నవీన్ నలగంటి ప్రకాష్ ఇబ్రహీంపట్నం శేఖర్ రామ చర్ల పాండు గోరుకంటి నవీన్ ఎన్నికయ్యారు.



## శ్రీ సాయి దత్త ఆశ్రమంలోఘనంగా సాయి లక్ష నామార్చన

మిర్యాలగూడ, జులై 14,( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీసాయి కి లక్ష నామార్చన కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు హారతితో ప్రారంభించి శ్రీ నాగ సాయి విగ్రహానికి పంచామృత అభిషేకములు జరిపించారు . అనంతరం అంతర్జాతీయ షిరిడి భక్త సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్షణామర్చన నిర్వహించారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్ ఆలయ కార్యదర్శులు నరేందర్,ఉపాధ్యక్షులు ప్రతాప్ మట్టయ్య,సోమన్న,జగన్నాధ రావు, జానకి రాముడు,రవి నాగన్న,విక్రం, వెంకన్న,విజయ్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కామారెడ్డి అవోపా




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 14** కామారెడ్డి ఆధ్వర్యంలో 2023 2024 సంవత్సరాలలో ఎస్ఎస్సి మరియు ఇంటర్ లయందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 19 మంది విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ తో సన్మానించడం జరిగింది. సందర్భంగా అవోపా అధ్యక్షులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమాజానికి ఉపయోగపడే విద్యను అభ్యసించాలని తమ నైపుణ్యాన్ని స్వలాభంతో పాటు సమాజ శ్రేయస్సుకు కూడా దోహదపడే విధంగా భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకోవాలని తెలియజేస్తూ కీర్తిశేషులు కొమ్మ మల్లయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొమ్మ జ్ఞానేశ్వర్ సిల్వర్ మెడల్స్ ను అందించడం హర్షనీయమని ధన్యవాదాలు తెలిపినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇరిగేషన్ ఈ ఈ మల్లేష్ మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో వచ్చిన మార్కులతో అతిగా ఆనందపడవద్దని అలాగే బాధపడవద్దని తాను కూడా ఇంటర్మీడియట్ వరకు బిలో యావరేజ్ స్టూడెంట్ నని తర్వాత పట్టుదలతో చదివి అంచలంచలుగా ఎదిగి నేడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నానని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి తృప్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదివిన ప్రతి విద్యార్థి విజయం సాధిస్తాడని ఈ సందర్భంగా సన్మానం పొందుతున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకొచ్చే విధంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక కార్యదర్శి బెజగం గంగ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి జీవితం కీలకమైనదని ఒక రంగం అనే కాకుండా అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి పొందే విధంగా విద్యార్థులు కృషి చేయాలని ఆ దిశగా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆవోప కామారెడ్డి పూర్వ అధ్యక్షులు టి కృష్ణమూర్తి గంగా ప్రసాద్ సలహాదారు శ్రీధర్ పూర్వ కార్యదర్శి శ్రీధర్ లతో పాటు పలువురు అవ్వ పెద్దలు కార్యవర్గ సభ్యులు సత్యసేన ప్రవీణ్ మహేష్ సంతోష్ శరత్ శ్రీనివాస్ సుబ్బారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**కామారెడ్డి జిల్లా తాడ్వాయి జూలై 14 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి మండలం పదవ తరగతి 1995-1996 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తాడ్వాయి మండల కేంద్రంలో మా ఫంక్షన్ హాల్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు . పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకొని వారి మధురానుభూతులు, జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడూ రాధా కిషన్ మాట్లాడుతూ 28 సంవత్సరాల క్రితం చదువుకున్న నా శిష్యులు ఇప్పటికీ ఉపాధ్యాయులను భక్తి భావంతో గుర్తు పెట్టుకొని తాము చెప్పిన చదువుకు ఇలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తమ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గురువుగా ఆశీస్సులు కోరుకుంటూ ఇన్ని రోజులకు మళ్ళీ అందరం కలవడం చాలా ఆనందంగా ఉందని 1995-1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇంత సంస్కృతి, వినయ ,విధేయత ఉండడం గొప్ప అని మా ఉపాధ్యాయ బృందానికి మాకు గర్వంగా ఉందని తెలిపారు. ఇలాగే ఎప్పటికీ కష్టసుఖాల్లో విద్యార్థులు కలిసి మెలిసి ఉండాలని ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ప్రతి సంవత్సరం ఐక్యమత్యంగా నిర్వహించుకోవాలని తెలిపారు. , అనంతరం విద్యార్థి ఎల్లన్న యాదవ్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మాతో చదువుకున్న తోటి మిత్రుడు రాజేందర్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్థిక సాయంగా 50 వేల రూపాయలు పదవ తరగతి క్లాస్మేట్ బృందం చందాలుగా వసూలు చేసి వాళ్ళ కుటుంబానికి ధైర్యం భరోసా ఇస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్థులను బీసీ ఏలో చేర్చాలి

– జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ బట్టు విట్టల్



**ఎల్లారెడ్డి జూలై 14 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు బీసీ ఏ లో చేర్చాలని ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్, ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో ముదిరాజ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విట్టల్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పిలుపుమేరకు బీసీడీలో ఉన్న ముదిరాజులను బిసిలోకి చేర్చాలని నినాదంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని రెవెన్యూ అధికారులను కలిసి వినతి పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ అత్యంత ప్రాచీన అధిక జనాభా గల కులమైన ముదిరాజ్ తెనుగోళ్లు ముత్తారాశి అయిన తాము సమాజంలో అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ..ముద్ర అభివృద్ధి కోసం కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ను ఏర్పాటు చేసి ఈట 1000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మత్స్య శాఖలోని సొసైటీలకు ఎన్నికలు జరపాలని అదేవిధంగా ఆసరా పింఛన్ సౌకర్యాలు కల్పించాలని ఉచితంగా చేప పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు నారాయణ ,మర్రి బాలకిషన్, ప్యాలల రాములు, బాలేష్, ప్రకాష్, జక్కుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పందుల బెడద తొలగించండి..!

– పంచాయతీల్లో పందుల మందలు – గ్రామస్థుల ఆందోళన



**నాగిరెడ్డిపేట్, జులై 14,(ప్రజాజ్యోతి).** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్,అక్కపల్లి పంచాయతీల్లో పందుల సమస్య ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఊర పందుల బెడద ఎక్కువగా ఉందని పందులు తిరగడం వల్ల గ్రామాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు స్థానిక పంచాయతి కార్యదర్శులు, ఎంపీపీడీవో లకు వినతిపత్రం సమర్పించారు. ఊర పందులు గ్రామంలో విచ్చల విడిగా తిరుగుతూ పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయని,ఊర పందులు గ్రామంలోని ఇంటి పరిసరాల్లో తిరుగుతున్నాయని వీటి యజమానులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా ఊర పందుల తిరగడం వల్ల గ్రామంలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఈ పందుల వల్ల చిన్న వారికి పెద్దలకు జ్వరాలు,ఇతర అనారోగ్య సమస్యలు ముఖ్యంగా మెదడు వాపు వ్యాధులు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఊర పందుల బెడద నుండి రక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సాగునీటి గండం..! వాన లేక అన్నదాత ఆందోళన

- ఈసారి ముందేనారు పోసి వర్షాలు సరిగ్గా లేక నాట్లు వేసే సమయం దాటి అయోమయం
- వెలవెలబోతున్న చెరువులు కుంటలు కాలువలు – బోర్ల దగ్గర కొద్దిపాటి నాట్లు వేసిన రైతులు
- రోజురోజుకు భూగర్భ జలాలు పడిపోవడంతో ఎండుతున్న పంటలు





**ఎల్లారెడ్డి జూలై 14 (ప్రజా జ్యోతి)** వర్షాకాలం ప్రారంభమై నెల, 15 రోజులు దాటిపోతున్న ఆశించిన వర్షాలు కురవకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. జూన్ జూలై మాసంలో కురవాల్సిన సాధన వర్షపాతం కూడా నమోదు కాని కారణంగా రైతన్నకు దిక్కు తోచని పరిస్థితి దాపురించింది. వానల కోసం రైతులు ఆకాశవాంక చూస్తున్న ఆశించిన వర్షాలు కురువకపోవడంతో వరుణ దేవా కరుణించవా అంటూ ఆశగా చూడాల్సిన వస్తుంది. జూన్ మొదటి వారంలోనే తొలకరి తొలకరించిన వర్షాలతో రైతుల అప్పులు చేసి పొలాలను దుక్కులు దున్నుకొని విత్తనాలు చల్లుకున్నారు. అక్కడక్కడ కొద్దిపాటి వర్షాలు పడడంతో బోర్ల దగ్గర రైతులు వరి నాట్లను సాగు చేసినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన వర్షాలు కురకపోవడంతో సాగునీటి గండం తప్పే పరిస్థితి ఏర్పడుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిసి చెరువుల్లోకి నీరు వస్తుందని భావించి కొందరు నారుమర్లు పోసుకున్నారు. గత ఏడాది ఇదే సమయంలో కుంటలు రెండు పర్యాలు నిండి మాత్తలు పోయేగా చెరువులు నిండుకుండలా మారాయి. జూలై మొదటి వారం వరకే నాట్లను పూర్తి చేసుకున్నారు. ఏడాది మంచి వర్షాలు పడతాయని అన్నదాతలు భావించి జూన్ మొదటి రెండు వారాల్లోపే నార్లు చల్లుకున్నారు. ఈ ఏడాది చెరువులు కుంటలోకి నీరు చేరక పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లాలోని వ్యవసాయ రంగంలో ప్రధాన భూమికను పోషిస్తున్న చెరువులు కుంటలోకి నీరు చేరక ఖరీఫ్ కలిసి వస్తుందో లేదోనని ఉన్నదాతలు అందులో చదువుతున్నారు. బంగాళాఖాతంలో ఇచ్చిన వైకుంతం కరణంగా గత నెల 15 రోజులుగా వర్షాలు నడప దడప కురుస్తున్న చెరువులు కుంటలోకి నీళ్లు తగ్గట్టుగా నీరు లేక చెరువులు కుంటలు కాలువలు వెలవెలబోతున్నాయి. వరుణుడి కరుణ కోసం గత రెండు నెలలుగా రైతులు ఎదురు చూశారు. రోజురోజుకు మంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొనడంతో ఖరీఫ్ వర్షాలు కురిసే చెరువులు కుంటలోకి సమృద్ధిగా నీరు చేరుతుందని ఆశించిన రైతులకు నిరాశని మిగిలాయి. జిల్లాలోని ఆశించిన వర్షాలు పడకపోవడంతో పలు మండలంలోని చెరువులు కుంటలతో పాటు చెప్పుకోదగ్గ నీరు చేరలేదు.

### ముదురుతున్న వరి నార్లు

జిల్లాలోని పలు మండలంలోని గ్రామాలలో వర్షాకాలం వరి సాగు మొదలైన ఇప్పటివరకు సాధన వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు ఒకేంత ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు కనీసం వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్న వరి నారు ముదురుతుండడంతో నార్లు వేయక తప్పడం లేదు. ఇప్పటికే చాలా మండలాలలో బోర్ల దగ్గర మాత్రమే వరి నాట్లు సాగు చేశారు. కొందరు రైతులు నీళ్లు లేక వరి నారు ముదురుతున్న దుష్ట నాట్లు వేయడం లేదు. ఇప్పటివరకు లోటు వర్షపాతం నమోదయింది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు అప్పుడప్పుడు ఓ మోస్తారు వర్షం కురుస్తున్నప్పటికీ భారీ వర్షం కురవడం లేదు. దీంతో వ్యవసాయ బావులు చెరువులో కుంటలు నీటిమట్టం పూర్తిగా అడుగంటి నీటి ఎద్దడితో వెలవెలబోతున్నాయి. ఇప్పటివరకు సాధన వర్షం కూడా కురువలేదని అయినప్పటికీ రైతులు అందులోని చెందవలసిన అవసరం లేదని రుతుపవనాలు వేగంగా ముందుకు వస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు హామీ ఏమి అయ్యింది..?

– బీసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్






**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 14.** కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే కులగనన ప్రారంభించి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి దేశవ్యాప్తంగా కులగనన బిజెపి ఎందుకు చేయదు బిజెపికి బీసీలు అంటే ఎందుకింత చిన్నచూపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులగనన చేసే వరకు ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం.సమగ్ర కులగనన సాధన యాత్ర సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణంలో రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టి, బీసీ రిజర్వేషన్ లు 42 శాతం పెంచుతామని తదితర డిమాండ్ లతో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిందని, ఎలాంటి జాప్యం లేకుండా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చాప శివ రాములు అధ్యక్షతన జరిగిన సమగ్ర కుల గణన సాధన యాత్ర సభను నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కొలగలన చేపట్టాలి అనే ప్రధాన డిమాండ్తో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు జూలై 14 నుండి 31 తేదీ వరకు 17 రోజులు పది జిల్లాల్లో కొనసాగుతున్న యాత్ర సందర్భంగా మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా కామారెడ్డి నుండి బీసీ సంఘాలు కులగనన యాత్రను ప్రారంభించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాదుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కులగననా చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని,కానీ స్థానిక ఎన్నికలు సమీపిస్తుందన్న దరిమిలా కులగణన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ చేసినందుకే గత ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఓట్లేసి గెలిపించారానే విషయాన్ని కాంగ్రెస్ పెద్దలు గమనించాలని ఆయన కోరారు.అలాగే దేశవ్యాప్తంగా సమగ్ర కులగన చేస్తానని హామీ ఇచ్చి బీసీలను మోసం చేసినందుకే 400 పార్లమెంటు స్థానాలను సాధిస్తామని ప్రగాల్బాలు పలికిన బిజెపి పార్టీ 240 పార్లమెంట్ స్థానాలకి సరిపెట్టుకోవాల్సి వచ్చిందని, చావు తప్పి కన్నులొట్ట పోయిన విధంగా బిజెపి అధికారంలోకి వచ్చిందని అన్నారు,ఎన్డీఏలో భాగస్వామ్య పక్షాలైన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచుతామని సామాజిక రిజర్వేషన్ల 50 శాతం పరిధిని ఎత్తివేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినందున నితీష్, చంద్రబాబు నాయుడులు బిజెపి ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి రిజర్వేషన్లకు రాజకీయ నిర్ణయం తీసుకోవాలని కోరారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులగనన చేపట్టడానికి చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా మరో మహా మండల్ ఉద్యమాన్ని తీసుకొస్తామని హెచ్చరించారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ కులగనన వలన దేశ సమగ్రత దెబ్బతింటుందని ప్రచారం చేస్తున్న రిజర్వేషన్ వ్యతిరేకుల వాదనలో ఎలాంటి శాస్త్రీయత లేదన్నారు. ఇప్పటికే ఎస్సీ ఎస్టీ కులగనన జరుగుతుందని, అలాగే మతం, భాష ప్రాంతీయ తదితర విషయాల్లో జనగణన జరుగుతున్న దేశ సమగ్రతకు ఎటువంటి ఇబ్బంది లేనప్పుడు, కేవలం బీసీ కులగనన జరిగితే వచ్చే నష్టం ఏమిటని ప్రశ్నించారు, బీసీల సమస్త సమగ్ర అభివృద్ధి జరగాలంటే కులగణన చేయడమే ఏకైక పరిష్కార మార్గం అని కులగనన చేయడానికి పాలకుల మీద ఒత్తిడి తీసుకురావాలని ఇందుకు బీసీలంతా పార్టీలకు జెండాలకు అతీతంగా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ రాష్ట్ర, కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనగల శ్యాం కుమార్ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వేముల వెంకటేష్ సురేందర్ డాక్టర్ మల్లికార్జున్ రాజయ్య యాదవ్ శ్యామల పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు మంత్రి పదవి రావాలని బడా పహాడ్ లో ప్రత్యేక పూజలు



**రాజంపేట జూలై 14 (ప్రజాజ్యోతి) :-** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కి మంత్రి పదవి రావాలని కోరుతూ ఆదివారం రాజంపేట మండల కాంగ్రెస్ నాయకులు బడా పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ కి త్వరలోనే మంత్రి పదవి రావాలని బడా పహాడ్ లో ఏల్లారెడ్డి నియోజకవర్గ రాజంపేట్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ సుభాష్ నాయక్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పర్యాయం మంత్రివర్గ విస్తరణలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అయిన మదన్ మోహన్ కు మంత్రి పదవి దక్కాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, సర్దార్ నాయక్, రాజు,మహదేవ్ తుదితరులు పాల్గొన్నారు.

### తాగునీరు పైప్ లైన్ లీకేజ్.. వృధాగా పోతున్న నీరు





**నిజాంసాగర్ జులై 14 (ప్రజా జ్యోతి)** నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలోనీ మంచినీటి పైప్ లైన్ లీకేజ్ కావడంతో అక్కడ పెద్ద గుంత ఏర్పడి నీరు వృధా అవుతున్నాయి. తద్వారా లీకేజ్ అవుతున్న మురుకి నీటి పై దోమలు, ఈగలు వస్తున్నాయి. అంతేకాకుండా రోడ్డు మధ్యలో గుంత ఏర్పడి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది అవుతుందనీ సంబంధిత అధికారులు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్థులు వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

### పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూలై 14.** మండల కేంద్రంలోని గజ్యా నాయక్ తాండ ఎక్స్ రోడ్ లోని నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ ఆలయానికి ఆదివారం రావుల ప్రభాకర్ భూమి పూజ చేశారు. ఆలయం కొరకు తన సొంత మూడు గుంటల భూమిని విరాళంగా ఇచ్చినందుకు ముదిరాజ్ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ అరిగే హ్యాన్మాండ్లు, అంబటి నారాయణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.ద

## పాముకాటుతో రైతు మృతి





**ఎల్లారెడ్డి జూలై 14 (ప్రజా జ్యోతి)** పాము కాటుకు గురై రైతు మృతి చెందిన ఘటన ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్ఐ బో మహేష్ తెలిపిన వివరాలు ప్రకారం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కంభం నాగయ్య(43) అనే రైతు శనివారం రాత్రి ఒంటిగంట సమయంలో తన ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటేసిందని తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు నాగయ్యను చికిత్స నిమిత్తం పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. నిద్రిస్తున్న సమయంలో నల్ల కట్ల పామును గమనించి చంపేశారు. భార్య కంభం సత్తవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

### ప్రభుత్వ అదనపు న్యాయవాది గౌసోద్దీన్‌ను సన్మానించిన మున్సిపల్ కౌన్సిలర్లు



**బోధన్, జూలై 14(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ అదనపు న్యాయవాది,మాజీ మున్సిపల్ చైర్మన్ గౌసోద్దీన్ ను బోధన్ మున్సిపల్ కౌన్సిలర్లు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,తూము శరత్ రెడ్డి, దబ్బు,ఇమ్రాన్ కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, చిన్నా తదితరులు ఉన్నారు.

# భూ బకాసురులపై చర్యలు తీసుకోవాలి

* 1954 సేత్వార్ రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల మాయం
* 2016 నుంచి 2021 వరకు లావణ్ణి పట్టా భూమిగా నమోదయి ఉన్న 144 సర్వే నంబర్ భూమి 11 ఎకరాల 37 గుంటలు
* రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల మాయం వెనుక హస్తం ఎవరిది వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్
* రెవెన్యూ కార్యాలయాలలో ముంత కాపు రికార్డులు అంటే మాకు తెల్వయ్ అంటున్న అధికారులు




మనోహరాబాద్, జూలై 14 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామ నికి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 144 లో గల భూమి 11 ఎకరాల 37 గుంటల భూమి జాగిర్దారులది 40 సంవత్సరాల క్రితమే భూమిని వదిలేసి వెళ్లిపోయారు. గ్రామానికి చెందిన రైతులు భూషిస్తూ పన్నులు చెల్లించారు. ఆభూమి.2016 నుంచి 2021 వ సంవత్సరం వరకు లావణ్ణి పట్టా భూమిగా రెవెన్యూ రికార్డులో నమోదయి ఉన్నాయి. గ్రామ ప్రజలు స్థానిక తాసిల్దార్ ను నిలదీయగా జిల్లా కలెక్టర్కు. భూమికి సంబంధించిన వివరాలు పంపిస్తామని గ్రామస్తులతో తెలిపారు. ఆ నివేదిక పత్రాలు గ్రామ ప్రజలకు ఒక కాఫీ రూపంలో నివేదిక ఇచ్చారు.2022 వ సంవత్సరంలో 144వ సర్వేనెంబర్ 11 ఎకరాల 37 గుంటల భూమి ఎలా పట్టాగా మారిందని అధికారులు వెంటనే తెలపాలని కొండాపూర్ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పని చేసిన బడా నాయకులు కొండాపూర్ గ్రామ భూమిని 2022లో పనిచేసిన తాసిల్దార్ తో రిజిస్ట్రేషన్ చేయించినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో అప్పటినుంచి భూ బకాసురులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తూ పేర్ల మార్పిడితో బినామీల పేరుతో యదేచ్చగా భూమిలోకి చొరబడి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు తిరగబడడంతో భూ బకాసురులు అధికారులను మహా ప్రసన్నం చేసుకొని గ్రామస్తులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. 1954 సేత్వార్ రికార్డుల మాయం వెనుక హస్తం ఎవరిదో జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 1954 సేత్వార్ రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో లేకపోవడంతో గ్రామానికి చెందిన రైతులు పట్టా భూములు కూడా అమ్మ లేక పోతున్నారు.సర్వే నంబర్ 144 లో గల భూమి విస్తీర్ణం 11 ఎకరాల 37 గుంటల భూమి కోసం గ్రామ ప్రజలు అందరం కలిసి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్తులు పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా అధికారం నిర్లక్ష్యం వహిస్తున్నారని కొండాపూర్ గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే 2022లో రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో భూ కబ్జాపై కన్నేసి నాయకులు భూమిని అమ్మి వేయడంతో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని గ్రామ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాన్ని కాపాడుకోవాలని కొండాపూర్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మొరపెట్టుకుంటు న్నారు. ఇంత జరుగుతున్న భూ బకాసురుల పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకుండా గ్రామంలో ఏం జరుగుతుందని ఏ ఒక్క అధికారి తొంగి చూడకపోవటంతో భూ బకాసురులు ఇచ్చిన మహాప్రసన్నాని తీసుకొని గ్రామాన్ని చూడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 144 సర్వే నెంబర్లు గల భూమి 11 ఎకరాల 37 గుంటలు భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని భూ బకాసురుల నుంచి కాపాడాలని జిల్లా కలెక్టర్కు పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని గ్రామ ప్రజలు తెలిపారు.

## రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్న అధికారులు

* సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు




నర్సాపూర్ జులై 14 (ప్రజాజ్యోతి) అధికారులు గ్రామాలలో సభలు ఏర్పాటు చేయకుండానే భూములు సర్వే చేస్తూ రైతులను భయ భ్రాంతులకు గురిచేయడం సరికాదని సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. మూడు రోజులుగా నర్సాపూర్ చౌరస్తాలో కొనసాగిస్తున్న రైతుల రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఆదివారం సభముఖంగా ఆయన మాట్లాడుతూ రైతులతో గ్రామ సభలు ఏర్పాటుచేసి ఒప్పించిన తర్వాతనే భూ సర్వేలు చేయాలి తప్ప రైతుల ప్రమేయం లేకుండా అధికారులు గ్రామాలలో సర్వేలు నిర్వహించడం సరైనది కాదని,గ్రామ సభలు ఏర్పాటు చేసేవరకు భూ సేకరణ ఆపివేయాలి. లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎతున్న పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భక్తులతో రద్దీ నెలకొన్న శ్రీ నల్ల పోచమ్మ ఆలయం



కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 14 మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం మొదటి ఆదివారం ఆషాడం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వందలాదిగా భక్తులు సుదూరు ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం నూతన వస్తువులు సమర్పించారు ఆలయ పూజారి శివప్ప ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రంగారావు జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అశోక్ రాజు తదితరులు ఉన్నారు

## గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు జాగ్రత

*ఎస్సై వెంకట్ రెడ్డి



సిర్గాపూర్ జులై 14(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పోచపూర్ ఎక్స్ రోడ్ లో అధివారం ఎస్సై వెంకట్ రెడ్డి కిరాణా షాపులల్లో అక్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఎవరైనా హోల్ సెల్ షాపులల్లో, కిరాణా షాపులల్లో, పాన్ డబ్బాలల్లో గానీ గుట్కా అమ్మినా, నిల్వ ఉంచిన, రవాణా చేసినా కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం గుట్కాలను నిషేధహించడం జరిగిందన్నారు. ఎక్కడైనా గుట్కాలను నిల్వ చేసినా, అమ్మినా పోలీస్ వారికి తెలియ జెయాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.తెలియ చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు. ఎస్సైతో పాటు ఏఎస్సై రవీందర్ గౌడ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి విరాళం అందజేసి

* జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి;జూలై 14: శివంపేట మండలంలో కొత్తపేట గ్రామంలో ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట్ మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి చాకలి ఐలమ్మ విగ్రహానికి 20000 వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,చాకలి ప్రభుదాస్,అధ్యక్షుడు చాకలి నర్సింలు,ఉపాధ్యక్షులు చాకలి మురళి దాస్,కార్యదర్శి చాకలి మల్లేష్,చాకలి సాదుల్,తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథుని యాత్రలో అలరించిన మెరీడియన్ విద్యార్థులు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: హరే కృష్ణ సత్సంగం వారు నిర్వహించిన శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో భాగంగా స్థానిక సిద్దిపేటలోని మెరీడియన్ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యం సిద్దిపేట పట్టణ ప్రజలను చాలా అలరించింది. వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన జగన్నాథుని యాత్ర గాంధీ చౌక్,సుభాష్ రోడ్,విక్టరీ థియేటర్ మీదుగా ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పూరి జగన్నాథునికి సంబంధించిన చారిత్రక అంశాలతో కూడిన మరియు దైవ సంబంధమైన పాటలతో నృత్యాలతో అలరించారు. జగన్నాథుని పాటలకు సంబంధించి విద్యార్థులు చేసిన కోలాటం దాండియా సిద్దిపేట ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో మెరీడియన్ పాఠశాలకు సంబంధించిన ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి



* సమాజంలో పోలీసుల పాత్ర కీలకం
* ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలి
* ధరఖాస్తు పట్టదగినదైతే కచ్చితంగా కేసు నమోదు చేయాలి
* అల్లాదుర్గ్ సర్కిల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన
* జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ ప్రజాజ్యోతి : పోలీసులు ప్రజలకు జవాబు దారిగా పనిచేయాలని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.మెదక్ జిల్లా అల్లాదుర్గ్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లైన అల్లాదుర్గ్ ,పెద్ద శంకరంపేట మరియు రేగోడ్ పోలీస్ స్టేషన్‌లను ఆదివారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్.హెచ్.ఓ లు జిల్లా ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ లో కేసులకు సబంధించిన ఫైల్లను, పోలీస్ స్టేషన్ ను రికార్డులను, పరిశీలించారు. పోలీస్ స్టేషను పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని తదుపరి సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు.జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు.బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, వచ్చిన ధరఖాస్తు పట్టదగినదైతే కచ్చితంగా కేసు నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మద్యే ఉంటూ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ అవడానికి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని, బీట్లు మరియు పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి డా..రాజేష్ , అల్లాదుర్గ్ సిఐ శ్రీమతి రేణుకా రెడ్డి , అల్లాదుర్గ్ ,పెద్ద శంకరంపేట మరియు రేగోడ్ ఎస్.ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిర్గాపూర్ రోడ్డుపై కల్వర్ట్ కూలి ప్రమాద కరంగా మారిన గుంత



*గడ్డి తొలగించారు
సరే గుంత అలాగే ఉంది..?

సిర్గాపూర్ జులై 14(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని పండరీచా టి స్టాల్ ముందర ఉన్న రోడ్డు పై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు కూలి రోడ్డుపై గుంత ప్రజా జ్యోతి దిన పత్రికలో వచ్చిన కథనంపై అధికారులు స్పందించి పిచ్చి గడ్డిని తొలగించారు. కానీ ప్రమాదకరంగా రోడ్డు పై ఉన్న గుంత అలాగే ఉంది. ఇది చుట్టూ పక్కల గ్రామాలకు, పిట్లం, మాసన్ పల్లి, నారాయణ్ ఖేడ్ కు వెళ్ళడానికి ప్రధాన రహదారి కావడంతో రోజుకు వందల సంఖ్యలో వాహనాలు రాక పోకలు సాగిస్తారు. నేడు ఆదివారం కావడంతో సిర్గాపూర్లో సంత ఉండడం వల్ల చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు సంతకు వాహనాలపై రాకపోకలు సాగిస్తారు. నేడు సంతకు వచ్చిన ఓ వాహనదారుడు రోడ్డు పై ఉన్న గుంతను గమనించక ప్రమాదవ శాత్తు వాహనం గుంతలోకి దూసుకెళ్ళింది. వాహన దారుడు గయాల నుండి తప్పించుకొని బయట పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు అధికారుల నిర్లక్ష్యంపై మండి పడ్డారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక సూచిక (లేదా) మరమ్మత్తు చెయ్యాలని స్థానికులు వాపోయారు.

## భక్తితో ఆచారాలు అనుసరిస్తే కర్మలు తోలుగుతాయి

* ఏకశిల దిగంబరుడు జైన పార్శ్వనాథుడు
* ఆచార్య 108 వ శ్రీ ప్రసన్న సాగర్ మహారాజ్ దిగంబర్ జి



కొల్చారం ప్రజాజ్యోతి : ఆసియా ఖండంలోని భారత దేశంలో రెండవదిగా పేరుగాంచిన కొల్చారంలోని ఏకశిల దిగంబరుడు పార్శ్వ నాథుని జైన మందిరంలో అంతర్మాణ ఆచార్య 108 శ్రీ ప్రసన్నసాగర్ జీ మహారాజ్ దిగంబర్ చాతుర్మాస సాధన దీక్ష చేపట్టారు. దీక్ష లో భాగంగా ఆదివారం నాడు ప్రసన్న సాగర్ జీ మహారాజ్ 23 వ తీర్థంకరుడు దిగంబర్ పార్శ్వనాథ్ మహారాజ్ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన వేదిక నుండి భక్తులను ఉద్దేశించి ప్రసన్న సాగర్ మహారాజ్ దిగంబర్ జి ప్రసంగిస్తూ తపస్సులు మరియు ఇతర ఆచారాలను అనుసరించడం ద్వారా మునుపటి సంవత్సరంలో పేరుకుపోయిన కర్మలను తొలగిపోతాయని మరియు పేరుకుపోయిన కొత్త కర్మలపై నియంత్రణను పెంపొందిస్తుందని సూచించారు. జైన దేవాలయాలలో సాధారణ ఆచారాలు ఉన్నాయి. కల్ప సూత్రం యొక్క ఉపన్యాసాలు సన్యాసులచే ఇవ్వబడతాయి. కల్ప సూత్రం మహావీరుడు మరియు ఇతర తీర్థంకరుల జీవితాన్ని వివరిస్తుందని దిగంబర్ స్వామి బోధించారు.ఈ కార్యక్రమంలో జైన మందిర కమిటీ అధ్యక్షులు రాజేష్ పాండే జైన్, ఉపాధ్యక్షులు కాల మహేందర్ కుమార్ జైన్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ జైన్, రామకృష్ణ ప్రసాద్, కొల్చారం గ్రామ మాజీ సర్పంచ్ కరెంటు ఉమా రాజాగౌడ్, చెన్నయ్య , జైనులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కంగ్టి, జూలై 14 (ప్రజాజ్యోతి) సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11 లో పదో తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులంతా కలిసి సందడి చేశారు. వారు చదువుకున్న తరగతి గదులకు వెళ్లి నాటి స్మృతులు గుర్తు చేసుకున్నారు. తమకు పాఠాలు చెప్పే ప్రయోజకులను చేసిన గురువులను సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనం పేరిట నిర్వహించిన కార్యక్రమానికి బెంగళూరు, పూనా, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. బాల్యపు చిలిపిచేష్టలు మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు పోచయ్య, అధ్యాపకులు మహేష్, సంగమేశ్వర్, సంతోష్, నజీర్, యాదగిరి, శ్రీనివాస్, మల్లేశం, ఎండి హమీద్, వాణి మేడం, నర్సింలు పాల్గొన్నారు.

## పది ఫలితాలు గర్వకారణం



* కన్న తండ్రి లెక్క ఆనందంగా ఉంది
* భవిష్యత్తు లో మరింత ఉన్నత సాధించాలి
* మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి : మిమ్మల్ని కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల రుణం తీర్చుకునే అవకాశం ఇది. పదవ తరగతి ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు లో మంచి స్థాయికి చేరుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో10/10జీపీఏ సాధించిన 75 మంది విద్యార్థులకు స్వంత ఖర్చుతో ఒక్కొక్కరికి రూ10 వేల విలువైన ఐ ప్యాడ్స్ ఉచితంగా ఎమ్మెల్యే హరీష్ రావు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పెరు చరిత్ర పుటల్లో నిలిపారు అన్నారు. సిద్దిపేట పదవ తరగతి ఫలితాల్లో వరుసగా ఐదు సార్లు అగ్రగామిగా నిలిచింది. అన్నారు సిద్దిపేట పేరును నిలబెట్టిన అభినందనలు అని . ఒక ఎమ్మెల్యే గా గర్వంగా ఉంది అన్నారు ఉత్తమ ఫలితాలు పొందినప్పుడు కలిగే అనుభూతి గొప్పది అని పదవ తరగతి ఫలితాలు వచ్చిన సమయంలో తాను అమెరికాలో ఉన్నా. అక్కడ ఉన్న పిల్లల తల్లిదండ్రులతో కాన్ఫరెన్స్ లో అభినందనలు తెలిపాను అని ఎక్కడా ఉన్న నా గుండె ఎప్పుడూ సిద్దిపేట కోసమే తపన. అందరికి గుండె లయ లబ్ డబ్ అలాగే నాకు ఎప్పుడు సిద్దిపేట ,సిద్దిపేట అని అనిపిస్తుంది. అన్నారు మంచి ర్యాంక్ వస్తే ఇంటి పెద్ద, తండ్రి ఎలా సంతోషంగా ఉంటాడో అలాగే నాకు ఉంది. అన్నారు అన్ని రకాలుగా పిల్లల ఫలితాలు కోసం తపన పడ్డా. స్వంత ఖర్చుతో టిఫిన్, డిజిటల్ పుస్తకాలు, ఇచ్చా అని గత ఏడాది కంటే మన జిల్లా ఈసారి ఎక్కువ ఉత్తీర్ణత సాధించింది. అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ లో ఉంది. అని బాసర లో అత్యధికంగా సీట్లు వచ్చాయి అన్నారు మీ ఫలితాలు భవిష్యత్తు తరాలకు మీ తమ్ముడు చెల్లె లకు స్ఫూర్తి కావాలి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు మంచి ర్యాంకింగులతో రావడం సంతోషం మీ తల్లిదండ్రులు చాలా గొప్పవారు కన్న వారి ఆశలు నిజం చేయాలి. అన్నారు.

## శివంపేట పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు

శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 14; శివంపేట మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు నెలల నుండి జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారు,శుద్ధ్య కార్మికులకు గత నాలుగు నెలల నుండి జీతాలు రాక ఇబ్బంది పడుతున్నా,విషయాని గమనించి తన సొంత నిధులనుండి,నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేసిన జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త,ప్రభుత్వం ఇప్పటికైనా పారిశుద్ధ్య కార్మికులకు త్వరలో జీతాలు అందజేయాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దాగల లక్ష్మీ నరసయ్య,మాజీ వార్డ్ సభ్యులు,వంజరి కొండల్,పోచ గౌడ్,మీయ్యడి సింహం,కమలయ్య,లక్ష్మీనారాయణ, కొ వ్వూరి వెంకటేష్, బిజిలిపురం కృష్ణ,సీనియర్ నాయకులు రామ గౌడ్, వర గంటి రమేష్,ఖదీర్ త్రినేష్ గౌడ్,బలరాం,పంబాల సందీప్, జోగిని నవీన్,వజ్జే శామ్,కమలయ్య గారి శ్రీకాంత్,రాజపేట శ్రీకాంత్, పీఎంజి యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: పార్టీ సభ్యత్వం కల్గివున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిందని పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద భీమా సదుపాయం కల్పిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఇలా ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు సిద్దిపేట నియోజకవర్గం లోని ఇప్పటి వరకు 54 మంది కి మంది కీ 2లక్షల చొప్పున కోటి 8 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.అని పార్టీ అధ్యక్షులు కేసీ ఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి 2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన జిర్ర శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో చనిపోగ వారి కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ 2లక్షలు మంజూరు అయింది భార్య లావణ్య కీ, అదేవిదంగా సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర మల్లేశం రోడ్డు ప్రమాదం లో చనిపోగ అతని భార్య మంజుల కు 2లక్షల మంజూరు కాగ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చెక్‌లను అందజేశారు.

## ధరణి నగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) :** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ధరణి నగర్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో డ్రైనేజీ, రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా ఆదివారం కార్పొరేటర్ ధరణి నగర్లో పాదయాత్ర చేసి సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ధరణి నగర్ కాలనీ గతంలో ఎలా ఉండేదో అందరికి తెలిసిన విషయమే, చిన్న వర్షానికి కూడా ముంపుకు గురైయే కాలనీని అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. పెండింగులో ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్లను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్, అగ్రవాసు, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, రెహమాన్, ప్రేమ్ దాస్ బాలస్వామి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధిలో అందరి పాత్ర ఉండాలి

– వద్దేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ శివాలయం, పంచముఖి హనుమాన్ ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా జరిగినటువంటి సమావేశంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి విషయంలో భిన్న అభిప్రాయాలు ఉన్నటువంటి స్థానిక నాయకులందరితో మాట్లాడి ఆలయాన్ని అందరం కలిసి ఐక్యమత్యంతో అభివృద్ధి చేసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధిలో అందరి పాత్ర ఉండాలని అన్నారు. ముందుగా కపిల్ గుప్త విజయ దేవి దంపతులు దాతగా వచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అదేవిధంగా మరికొందరు దాతలు ముందుకు రావాలని, దేవాలయ అభివృద్ధికై నా వంతు సహాయం నేనుకూడ చేస్తానని వద్దేపల్లి రాజేశ్వరరావు సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంచి మహేందర్, బురుగుపల్లి రామ్మోహన్, బస్తీ అధ్యక్షులు కాసుల మహేందర్, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, సభ్యులు సతీష్, సాయిలు, నాగేష్, సుదర్శన్, శ్రీనివాస్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## కష్ట పడిన ప్రతిఒక్కరికి అండగా ఉంటా

– ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేద్దాం

– ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేస్తా

– శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**కూకట్‌పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) :** గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం హైదరనగర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృదే ప్రధాన లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆశయాన్ని బలం చేకూర్చే విధంగా మీ వెంటే నడుస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూన సత్యం, డివిజన్ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు ముఖ్యమంత్రి నియంతృత్వానికి నిదర్శనం

– బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు చేయడం ముఖ్యమంత్రి నియంతృత్వానికి నిదర్శనమని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీ లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను ఆదివారం జగద్గిరిగుట్ట పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన సందర్భంగా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎలాంటి ధర్నా లేదు ముట్టడి లేదు కానీ పొద్దున్నే నిద్రలేవక ముందే ముందస్తు అరెస్ట్ అని చెప్పి జగద్గిరిగుట్ట పోలీస్ లు ఇంటికి వచ్చి అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకురావాడన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ లో ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమ పర్యటనలో అడ్డుకుంటామన్న భయంతో అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కొట్లాడుతున్న నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం చే అప్రజాస్వామికంగా అరెస్ట్ లు చేపించి ఉద్యమాలను అణిచివేయాలనుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది మూర[illegible]పు చర్య అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వ దుందుడుకు విధానాలను ఖండించాల్సిన అవసరం ఉంది అన్నారు. నియంతృత్వ నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని మార్చుకొని రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి అన్నారు. లేకుంటే బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామన్నారు.

## హుస్సేన్ సాగర్లో నేడు ప్రారంభం కానున్న మాన్ సూన్ రెగట్టా




**హైదరాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి) :** మాన్ సూన్ రేగట్ట 15వ ఎడిషన్ ఈనెల 15న ప్రారంభం కానుందని తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సుహైమ్ షేక్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ హుస్సేన్ సాగర్ వద్ద తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మాన్ సూన్ రేగట్టా 2009 నుంచి 15 ఏళ్ల పాటు విరామం లేకుండా భారత్ లో సుదీర్ఘంగా నడుస్తున్న జూనియర్ నేషనల్ రేగట్టా విజేతకు ప్రతిష్టాత్మక మాన్ సూన్ రేగట్ట ట్రోఫీ, ఈ జాతీయ ర్యాంకింగ్ ఛాంపియన్ షిప్ లో అత్యంత నిలకడైన నావికునికి ఎస్ హెచ్ బాబు మెమోరియల్ ట్రోఫీ ఇవ్వబడుతుందన్నారు. జూలై 20న బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా సర్ఫరాజ్ అహ్మద్ ఐఎఎస్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. రేస్ మేనేజ్ మెంట్ కు శ్రీకాంత్ చతుర్వేది, ఇంటర్నేషనల్ రెజ్ ఆఫీసర్ నేతృత్వం వహిస్తారని తెలిపారు.

## రహదారులతో ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు..!

– కౌన్సిలర్ కరుణశ్రీ హేమ





**నందిగామ, జూలై 14 (ప్రజాజ్యోతి)బీ** కొత్తూరు మున్సిపాలిటీలోని వై జంక్షన్ నుండి బస్టాండ్ వరకు పాత జాతీయ రహదారి గుంతల మయంగా మారి ప్రజలకు ప్రయాణికులకు వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన కొత్తూరు కౌన్సిలర్లు జాండగూడెం కరుణశ్రీ సుదర్శన్ గౌడ్, వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రజలకు రహదారులతో ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని మట్టి పోసి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు వాహనదారులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ చారి, శ్రావణ్, తేజేశ్వర్, తుప్పల రమేష్, వీరమని నర్సింలు ముదిరాజ్, మైపాల్, డ్రైవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో 5శాతం వికలాంగులకు కేటాయించాలి

– మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

– వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచి వెంటనే అమలు చేయాలి

– ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడు కరువునెల్లి వెంకట్

– షాద్‌నగర్ ఎన్‌పిఆర్‌డి రాష్ట్రస్థాయి మూడవ మహాసభలు






**నందిగామ, జూలై 14(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం అభివృద్ధిని అమలు చేయాలని మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 3వ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు కరువునెల్లి వెంకట్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కిని రాజు, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ స్థానిక బిఆర్ఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పలువురు మాట్లాడుతూ.. నేటి సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ 3016 నుండి 6016 వరకు పెంచాలని, అదేవిధంగా బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 40% నుండి 100% ఉన్న దివ్యాంగులకు పెండింగ్ లో ఉన్న పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. వికలాంగుల ఉద్యోగ నియామకాలల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని, వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల కోసం ఉద్యమం చేస్తమని ఎన్పి ఆర్డి రాష్ట్ర అధ్యక్షుడు కె.వేంకట్ హెచ్చరించారు.దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు ఉన్నాయని, ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడం లేదని, నిధుల పర్యవేక్షణ చేయడంలో వికలాంగుల సంక్షేమ శాఖ విఫలం చెందుతుందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడించిందన్నారు .ఆర్థిక సంవత్సరం చివర్లో నిధులు విడుదల చేయడం ద్వారా లబ్ధిదారులకు అందకుండా పోతున్నాయి. వికలాంగుల పెన్షన్ నిధులను ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి అనేక పథకాల ప్రచారానికి వినియోగిస్తున్నారు. జమ్మూకాశ్మీర్, గోవా, బీహార్ రాష్ట్రాలలో 2.83 కోట్లు ప్రభుత్వ ప్రచారం కోసం వినియోగించారని కాగ్ నివేదిక వెల్లడించింది.ప్రపంచ జనాభాలో 16% మంది వికలాంగులు ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది .దేశంలో 10-15 శాతం మంది వికలాంగులు ఉన్నారని అంచనా.పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా వికలాంగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ పర్సన్ విత్ డిజేబులిటీ 2021- 22 వార్షిక రిపోర్ట్ ప్రకారం 67,09,894 మందికి యూడిఐడి కార్డులు జారీచేసింది.దేశవ్యాప్తంగా 1,74,25,094 మందికి వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ అయితే 67.09 లక్షల మందికి యూడిఐడి కార్డులు జారీ చేసినారు. పాఠశాలలకు వెళుతున్న వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు ప్రతి ఐదేండ్లకు ఒకసారి సర్వే చేయాలని 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 17( ఏ) పేర్కొందని అన్నారు.కానీ దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి సర్వేలు చేయడం లేదు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల ద్వారా వికలాంగుల వివరాలను గ్రామ స్థాయిలో సేకరిస్తే వికలాంగుల సమగ్ర సమాచారం సేకరించాలని డిమాండ్చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు లోపం ఉందని సుప్రీం కోర్ట్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని అన్నారు. 2011నుండి కేంద్ర ప్రభుత్వం పెన్షన్ లలో 300 రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, 300 రూపాయలతో ఎట్లా బ్రతుకుతారని ప్రశ్నించారు. ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న వికలాంగుల పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల విద్యా పట్ల కేంద్ర ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదన్నారు. వికలాంగులలో విద్య అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలులో ఉన్న వాటి అమలు పట్ల ఎందుకు శ్రద్ధ లేదని అన్నారు. వికలాంగుల విద్య కోసం ప్రత్యేక విద్యా పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కోసం అమలులో ఉన్న నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, అంటీజం యాక్ట్ వంటివి అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగ రేడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులు ఉన్నారనీ తెలంగాణ దిశ బ్లైడ్ స్టడీ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగులున్నారని, రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పెన్షన్ 6000 పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం, శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని, 2016 ఆర్పిడబ్ల్యుడి చట్టం అమలు కోసం, నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్స్ అమలు కోసం అసెంబ్లీలో చట్టం చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదన కార్యదర్శి జేర్కోని రాజు జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ జిల్లా సహయ్య కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ అబ్దుల్లా పుర్ మెట్టు మండల అధ్యక్షుడు అంతటి మహేష్ గౌడ్ మంచాల మండల నాయకులు బాల్ రాజ్ శంకర్‌పల్లి అధ్యక్షుడు కసాల యదయ్య చెవేళ్ళా అధ్యక్షుడు బోడ శ్రీనివాస్ మోయినబాద్ మండల అధ్యక్షుడు ఎరపుల జానయ్య ఇబ్రహీంపట్నం మండల నాయకులు కాకి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి ముదిరాజ్ సంఘానికి కుర్చీలు కార్పెట్స్ బహుకరణ

**కేశంపేట్, జూలై 14(ప్రజాజ్యోతి):** తాలూక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహేష్ వర్మ ముదిరాజ్ మరియు శ్రీధర్ వర్మ ముదిరాజ్ బ్రదర్స్ కొండారెడ్డిపల్లి ముదిరాజ్ సంఘానికి కుర్చీలు మరియు కార్పెట్స్ ముదిరాజ్ సంఘం పెద్దల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు అంచ రాములు ముదిరాజ్ అందె పైలయ్య ముదిరాజ్ కొండ యాదయ్య ముదిరాజ్ గారు తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లేష్ పూజారి ముదిరాజ్ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు కుడుముల బాలరాజు ముదిరాజ్ చింతగూడెం అంజయ్య ముదిరాజ్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ తాలూకా ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్ కో కన్వీనర్ కానుగుల భూపాల్ ముదిరాజ్ తాలూక మహిళా అధ్యక్షురాలు అనసూయ ముదిరాజ్ జిల్లా ముదిరాజ్ ఉపాధ్యక్షులు తుమ్మల గోపాల్ ముదిరాజ్ కేశంపేట్ మండల అధ్యక్షులు శనమోని శ్రీశైలం ముదిరాజ్ రావుల పెంటయ్య ముదిరాజ్ ఫరూఖ్ నగర్ మండల ఉపాధ్యక్షులు బైరమోని సతీష్ ముదిరాజ్ విఠ్యాల శ్రీకాంత్ ముదిరాజ్ తుమ్మల గణేష్ ముదిరాజ్ కొండారెడ్డిపల్లి ముదిరాజ్ బంధువులు గ్రామ అధ్యక్షులు లింగం ముదిరాజ్ జంగయ్య ముదిరాజ్ సతయ్య ముదిరాజ్ అంజయ్య ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ పర్వతాలు ముదిరాజ్ లింగం ముదిరాజ్ చంద్రయ్య ముదిరాజ్ శ్రీకాంత్ ముదిరాజ్ మొదలగు ముదిరాజ్ పెద్దలు పాల్గొనడం జరిగింది.



### జన్మదినం సందర్భంగా నిరుపేద మహిళకు
## సిలిండర్, గ్యాస్ స్టవ్ అందజేసిన మాజీ ఎంపీపీ నర్సింలు



**రాజాపూర్ జులై 14(ప్రజాజ్యోతి):**-నేడు ఆదివారం తన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామానికి చెందిన రామని చంద్రమ్మ అనే నిరుపేద మహిళకు తన కుమారుడు రోహిత్ తో కలిసి సిలిండర్, గ్యాస్ స్టవ్ అందజేశారు.తన కూతురు పై చదువుల కోసమై జైపూర్ వెళ్లిన మాజీ ఎంపీపీ నర్సింలు నేడు జన్మదిన వేడుకలు జైపూర్ లోనే జరుపుకోనున్నట్లు తెలిపారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఫోన్ల ద్వారా, వాట్సాప్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## ఆపదలోను వెల్లివిరిసిన స్నేహం.. స్నేహితునికి సాయం

ఆపదలో అండగా నిలిచిన స్నేహితులు

కష్టంలోను కలసి ఉండడమే స్నేహం ప్రాధాన్యత



**యాచారం, జులై 14 (ప్రజాజ్యోతి):** ఆపదలో అండగా నిలిచిన పాఠశాల పూర్వ స్నేహితుల స్నేహం వెల్లివిరిసింది. స్నేహం అంటే కష్టంలోనూ, సుఖంలోనూ కలసి ఉండడంతోనే స్నేహానికి ప్రాధాన్యత సంతరించుకుంటుంది. చిన్ననాటి పాఠశాల స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతూ, ఆపదలో ఉన్నాడని తెలుసుకొని తోటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. మండల పరిధిలోని చింతపట్ల జడ్పీ హైస్కూల్లో 2004 -2005లో మస్కు సుధాకర్ ఎస్ఎస్సి విద్యనభ్యసించారు. అయితే సుధాకర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న అదే బ్యాచ్ కు చెందిన సుధాకర్ స్నేహితులు సుధాకర్ కు ఎలాగైనా సాయం అందించాలన్న సంకల్పంతో స్నేహితులంతా కలసి పోగుచేసిన రూ. 40 వేల ఆర్థిక సహాయం అందజేసి క్లిష్ట పరిస్థితుల్లో చేదోడు వాదోడుగా నిలిచారు. అనంతరం స్నేహితులంతా మాట్లాడుతూ.. తాము అందించిన ఆర్థిక సహాయం సుధాకర్ అనారోగ్యం నుంచి కోలుకునేలా ఉపయుక్తంగా ఉండాలని కోరారు. తమ పరిస్థితిని గుర్తించి ఆర్థికంగా అండగా నిలిచిన స్నేహితులకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. సుధాకర్ కు ఆర్థిక సాయం అందజేసిన స్నేహితుల బృందాన్ని గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమంలో మన ఊరు మనబడి స్థాపకులు ఎండి సాబేర్, హరి యాదయ్య శంకర్ సరిత ఇతరులు పాల్గొన్నారు.

### బోనాల ఉత్సవాలు
## ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

– బోనాల ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి: డీజేలకు అనుమతి లేదు

– బాలానగర్ సీఐ నవీన్ కుమార్



**బాలానగర్, జులై 14 (ప్రజా జ్యోతి) :** ఆషాడ మాసం బోనాలు ఉత్సవా వేడుకలను ఘనంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ నవీన్ కుమార్ సూచించారు. ఆదివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డివిజన్ పరిధిలోని వివిధ ఆలయాల ప్రతినిధులు, నిర్వాహకుల తో శాంతి కమిటీ సమావేశంలో సీఐ అసోసియేషన్ సభ్యులతో నిర్వహించారు. ప్రధానంగా బోనాలు ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదని స్పష్టంగా తెలిపారు. ముఖ్యంగా బోనాల వేడుకలకు సందర్భంగా అమ్మవారి ఆలయానికి విచ్చేసే భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఆయా ప్రాంతాలలో భక్తులు, మహిళలు, వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా బోనాల వేడుకలు జరుపుకోవాలని అన్నారు. వేడుకలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలతో నిఘ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆలయాల వద్ద భక్తులకు మౌలిక వసతులు కల్పించాలని ఉత్సవ సమితి సభ్యులకు సీఐ నవీన్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎస్ఐ సరళ, పోలీస్ అధికారులు, ఉవిధ ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్



**కూకట్ పల్లి, జులై 14 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ ఆషాడ మాసం పూజల్లో భాగంగా ఏడవ ఫేస్ ఖైతలా పూర్ రేణుక ఎల్లమ్మ కళ్యాణం, నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ వ్యవస్థాపకుడు సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ పండితులు రమేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. కార్యక్రమంలో నాయకులు శేరి సతీష్ రెడ్డి, లక్ష్మణ్ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం నల్ల బజార్లో విక్రయిస్తున్నారా?

- వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిందే..
- రేషన్ బియ్యంతో రక్తహీనతను అధిగమించొచ్చు: ఎన్ఐఎన్



**శంకరపట్నం, జులై 14 (ప్రజా జ్యోతి)** రేషన్ బియాన్ని నల్లబజారులో విక్రయిస్తున్నారా...? అయితే డబ్బు ఖర్చు చేయకుండా వచ్చిన పోషకాలను కోల్పోయినట్టే. కిలోకి రూ.10 కోసం ఆ బియ్యాన్ని విక్రయిస్తే.. తర్వాత ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. జాతీయ పోషకాహార సంస్థ ఇదే విషయాన్ని మరోసారి స్పష్టం చేసింది. అవగాహన లేక కొందరు లబ్దిదారులు ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యాన్ని నల్లబజారులో విక్రయిస్తున్నారు. దీంతో 'ఆహార భద్రత నుంచి పోషకాహార భద్రత' కల్పించాలన్న లక్ష్యం నీరుగారుతోంది. పౌరసరఫరాల శాఖ గతేడాది ఏప్రిల్ నుంచి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ ప్రతినెలా లక్షల కార్డుదారులకు పంపిణీ చేస్తోంది. అయితే ఇందులో ప్రతినెలా 10 నుంచి 15శాతం పేదల బియ్యం పక్కదారి పడుతోంది. దీనిని నియంత్రించేందుకు సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ) చేపట్టినట్టు అధికారులు వెల్లడించారు. అపోహలు వద్దు చిన్నారులు, యుక్తవయస్కులు, గర్భిణుల్లో వరుసగా 67శాతం, 57 శాతం, 52శాతం రక్తహీనత ఉన్నట్టు జాతీయ కుటుంబ సర్వే నివేదిక తెలపగా.. ఫోర్టిఫైడ్ బియ్యంతో ఈ సమస్యను అధిగమించొచ్చని ఎన్ఐఎన్ తెలిపింది. ఎన్ఐఎన్ డైరెక్టర్ డా.హేమలత నేతృత్వంలో శాస్త్రవేత్తల బృందం ఈ మేరకు ఒక శ్వేతపత్రాన్ని ఇటీవల విడుదల చేసింది. మహిళలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పురుషులు తీసుకునే మొత్తం ఆహారంలో ఐరన్ వరుసగా 13 మిల్లీగ్రాములు, 13.23 మిల్లీగ్రాములు, 14.35 మిల్లీగ్రాములు, 15.19 మిల్లీగ్రాములు గ్రహిస్తున్నట్టు తేల్చింది. ఆహారం.. బలవర్ధకం పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు కలిపి ఆహారాన్ని బలవర్ధకం చేయడాన్నే ఫోర్టిఫైడ్గా పరిగణిస్తారు. బియ్యాన్ని పిండిగా మార్చి.. దానికి ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలు కలిపి.. ఆ పిండిని బియ్యం రూపంలో కెర్నెల్స్ గా మార్చుతారు. ప్రతి 99 కిలోల బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ బియ్యం కెన్నెల్స్ కలుపుతారు. సంచులో నింపి సనత్నగర్లోని ఎఫ్సీఐలో భద్రపరిచి.. రేషన్ దుకాణాలకు తరలిస్తున్నారు.

**పోషకాలు ఎంతమేర కలుపుతారంటే..**

లి 28 నుంచి 42.5 మిల్లీగ్రాముల వరకు ఐరన్ (ఫెర్రిక్ పైరోపాస్పేట్) కలుపుతారు. లేదా దీనికి బదులు సోడియం ఐరన్ 14 నుంచి 25.25 మి.గ్రాములుకలుపుతారు. లి 75 నుంచి 125 మి.గ్రా వరకు ఫోలిక్ యాసిడ్ కలుపుతారు. దీంతోపాటు విటమిన్ బి12 కోసం హైడ్రాక్సికోబాలమైనన్ను ఇంతే మొత్తంలో కలుపుతారు. అదనంగా జింక్, విటమిన్ ఏ, థయమిన్, రైబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ బి6 పోషకాలు కలుపుతారు. లి ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం ద్వారా మహిళల్లో రక్తహీనత సమస్య ఉండదు. చిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందుకోసమే వీటిని హాస్టళ్లు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకాల్లో పంపిణీ చేస్తున్నారు.

# హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్న




**గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి)** డ్రైవర్లకు ఉరితాడులా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఎన్టిపిసి జ్యోతి నగర్ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో మోటార్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు) పెద్దపల్లి జిల్లా 3వ మహాసభ లు జరిగాయి.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు నరేష్ పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ రంగ కార్మికులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వీరిని ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని,వీరికి ఎలాంటి రక్షణ భద్రత పరువైందని వాపోయారు.డ్రైవర్లకు ఉరితాడుగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్సు పథకం వల్ల ఆటోరంగం కార్మికులు దివాళ తీశారని ,ప్రభుత్వం నెలకు రూ.12000 వేల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని,మోటార్ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే పెనాల్టీలు,అక్రమ వసూళ్లు విచ్చలవిడిగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందులలో కూరుకుపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కులకోసం ఉద్యమించాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న, సీసీకేఎస్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్,మోటార్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) జిల్లా నాయకులు బి.కొమరయ్య, ఎడ్ల రవికుమార్,తిరుపతి, ఏ. మురళి, బి.బుచ్చయ్య,పీ. మహేష్, కలీం, బాలకృష్ణ, ఫజల్,అర్ రాయమల్లు పాల్గొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లా మోటార్ వర్కర్ యూనియన్ (ఐఎఫ్టియు) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కే.రాజన్న, అధ్యక్షులుగా ఈ.నరేష్, ఉపాధ్యక్షులుగా బి.కొమరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రవికుమార్, సహయ కార్యదర్శి ఫజల్, కోశాధికారి గా బి.శ్రీనివాస్, కార్యవర్గం సభ్యులుగా తిరుపతి,టీ.బాలకృష్ణ,ఎస్. సురేష్,ఈ ఓదెలు, టీ దేవేందర్, కలీం ను ఎన్నుకున్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి : జులై 14 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల పట్టణ దేవి శ్రీ గార్డెన్స్ లో పట్టణానికి చెందిన 110 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 25 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ లో చేరడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి తో కలిసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. వివిధ ఆసుపత్రి లో చికిత్స తీసుకోని సిఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ద్వారా కొంత ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందని,జగిత్యాల ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటా అన్నారు.సేవా భావంతోనే రాజకీయాలలో కి వచ్చానని నాకు ఎల్లప్పుడూ అండగా ఉన్న జగిత్యాల ప్రజలకు,మిత్రులకు ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కోరిన వరాలిచ్చే తల్లి పోచమ్మ

- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల ప్రతినిధి : జులై 14 ( ప్రజాజ్యోతి ) :** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లి పోచమ్మ తల్లి అని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం రోజున పద్మశాలి సేవా సంఘం వాణి నగర్,శ్రీ లోక మాత పోచమ్మ తల్లి తారకరామ నగర్లో, గోవిందపల్లె వేంకటాద్రి నగర్ కాలని ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ..పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమని,మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్ళు, కోలాట నృత్యాలు, భక్తి పారవశ్యంతో పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ గుర్రం రాము, దాసరి లావణ్య ప్రవీణ్, కొలగాని సత్యం ప్రేమలత, దేవేందర్ నాయక్, మహిళలు ,పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, వెంకటాద్రి నగర్ కాలని వాసులు, టీఆర్ నగర్ శ్రీ లోక మాత పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆకాంక్షల నేరవేర్చందుకే రామగుండం రచ్చబండ

- ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రభుత్వంపై పోరాటం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి)** రామగుండం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకే రామగుండం రచ్చబండ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోనీ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ మహిళకు రూ.2500లు ,రైతు భరోసా రూ.15000 వేలు,వృద్దులకు రూ.4 వేలు వికలాంగులకు రూ.6 వేలకు పెంపు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగలకు జాబ్ క్యాలెండర్ తదతర హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్లాకుల వేలం నిర్ణయాన్ని సింగరేణి పట్ల వారి విధానాన్ని ఎండగట్టడం తదితర తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు.ప్రజల సమస్యలు కోసం కొట్లాడింది బీ.ఆర్.ఎస్ పార్టీ అన్నారు. స్వరాష్ట సాధన కొసం బీ.ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తొలి సిఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ నాయకత్వం అలుపెరగని పోరాటం సాగించి ఎన్నో కేసులు ఎద్కుకోని జైలు కు సైతం వెళ్లామని గుర్తు చేశారు.ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలన లో నియోజకవర్గ ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురుచూసిన మెడికల్ కళాశాలలు తీసుకొచ్చామని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. రామగుండంలో టిఆర్ఎస్ పార్టీ పునర్వైభవం కోసం కృషి చేస్తామని, నాయకులు కార్యకర్తలు అందరు సైనికుల వలె పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు పి.టి.స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, కార్పోరేటర్లు కన్నూరి సతీశ్ కుమార్, కల్వచర్ల కృషి వేణీ,భూమయ్య, బాదె అంజలి,అడ్డాల గట్టయ్య, జనగామ కవిత సరోజినీ, నాయకులు జె.వి.రాజు, పర్లపల్లి రవి, మాదాసు రామమూర్తి, జహిద్ పాషా, రాకం వేణు, మారుతి, కౌటం బాబు,సి హెచ్.మొగిలి, పిల్లి రమేష్, బోడ్డు రవీందర్,నూతి తిరుపతి, బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు ,చల్లా రవీందర్ రెడ్డి, నీరటి శ్రీనివాస్, కృష్ణ, జడ్సన్,కళావతి మద్దసాని సంధ్యా రెడ్డి,శ్యాం,చింటూ, కిరణ్ జీ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సీపీఐ పోరాటం

- అసంతృప్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్




**జగిత్యాల ప్రతినిధి : జులై 14 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల జిల్లా లో అసంతృప్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని లేదంటే సిపిఐ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటానికి సారద్యం వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల పట్టణ శాఖ కార్యదర్శిల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పట్టణంలో పేరుకుపోయిన సమస్యల పట్ల నాయకులు అధికారుల దృష్టికి అలాగే అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని పట్టణంలో డబల్ బెడ్రూంల నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదని అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు పట్టాలి ఇచ్చి ఎన్నికలకు ముందు ప్రజలను సంతోషపరిచి ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తక్షణమే డబల్ బెడ్ రూమ్లను పూర్తి చేయాలని పట్టణంలో గాని నియోజకవర్గం లో గాని అసంతృప్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయడానికి అధికార పార్టీలో చేరానని ప్రజలకు చెప్పిన ఎమ్మెల్యే తక్షణమే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని లేని పక్షంలో ప్రజలు పోరాటాలకు వెళ్లాల్సి వస్తుందని దానికి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహిస్తుందని ఈ సందర్భంగా అన్నారు.పట్టణంలో పార్టీ బలోపేతంలో ప్రజాసంఘాల పాత్ర ముఖ్యమైందని ప్రజాసంఘాల పనిచేస్తున్న నాయకులు అలాగే సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయ సిద్ధాంతం పట్ల అవగాహనతో ముందుకు వెళ్లాలని నిరంతరం ఆర్థిక పోరాటాలతో పాటు సైద్ధాంతిక అవగాహన కల్పించుకొని శ్రామిక వర్గ అంతిమ లక్ష్యమైన వర్గ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీలు శ్రామిక వర్గ ప్రయోజనాలకు ఆటంకం కల్పించిన దెబ్బతీసిన భారత కమ్యూనిస్టు పార్టీగా ఎట్టి పరిస్థితుల్లో సర్దుబాటు జరగదని పూర్తిస్థాయిలో శ్రామిక వర్గ పక్షాన నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందని,శ్రామిక వర్గం కూడా ఈ విషయంలో ఎటువంటి అపోహలకు అనుమానాలకు తావులేదని గ్రహించాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖల కార్యదర్శులు ప్రజా సంఘం నాయకులు , ఎండి ముక్రం, శ్రీ గాద దేవదాస్, కోరు కంటి శ్రీనివాస్, తోట రమేష్,సంషేర్, పద్మ, వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



**గోదావరిఖని , జులై 14(ప్రజాజ్యోతి)** సింగరేణి ఆర్ జీవన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది.రామగిరి మండలం సుందిళ్ళ లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సుమారు 150 మంది గ్రామస్తులు హాజరై వైద్య పరీక్షలు చేసుకున్నారు.హెల్త్ ఆఫీసర్ డా. సుమన్ ఆధ్వర్యంలో బి.పి, షుగర్,టెంపరేచర్ ఇతర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో ప్రబలుతున్న వ్యాధులను దృష్టిలో పెట్టుకొని డెంగ్యు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్యంపై చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే ఆర్జీవన్ జిఎం చింతల శ్రీనివాస్ సూచన మేరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో సుందిళ్ళ సర్పంచ్ దాసరి లక్ష్మి,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దాసరి రాయలింగు,వైద్యులు హెల్త్ ఆఫీసర్ డా. సుమన్, డాక్టర్ మురళి కృష్ణ, డాక్టర్ నజ్మా బేగం,మెడికల్ స్టాఫ్ సుబ్రహ్మణ్యం,స్వాతి,బిందు, బిక్షపతి,ఐలయ్య పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన యూత్ టీవీ అధినేత



**జమ్మికుంట, జులై 14 (ప్రజా జ్యోతి) :** వీణవంక మండల కేంద్రానికి చెందిన యూత్ టీవీ అధినేత పాడి ఉదయానందన్ రెడ్డి వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు..ఇటీవల మృతిచెందిన వారు రాయిశెట్టి భూధమ్మ,కొండ్రా కాంతామ్మ, గెల్లు ప్రదీప్, అయిత రాజమణి, దాసారపు కనకమ్మ, మండల మైనార్టీ నాయకులు అబ్దుల్ షాకీల్ ల కుటుంబాలను యూత్ టీవీ అధినేత సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, మాడుగురి సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి రెడ్డి, అమృత ప్రభాకర్,సమిడల్ల ప్రకాష్, మంతెన శ్రీధర్, దసారపు లోకేష్,చెందు,అశోక్, వోరం అఖిల్, తాళ్లపెల్లి కుమారస్వామి, పొస్తం కుమార్, సిరిగిరి శేఖర్, కోరే రాకేష్, మహంకల్లి రాజు, హరీష్, ధన్ రాజ్, తోట్ల రాకేష్, మధు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



బోనాల మహోత్సవ కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ జులై 14 (ప్రజా జ్యోతి)** ఆషాడ మాసంలో అంగరంగ వైభవంగా అద్భుతంగా నిర్వహిస్తున్న బోనాల పండుగలో భాగంగా ఆదివారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలియజేశారు.

మహనీయుల ఆశయ సాధన సంఘం

## పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా అంబాల నరేష్




**సుల్తానాబాద్ జులై 14 (ప్రజా జ్యోతి)** బహుజనుల ఐక్యత కోసం సమస్యల పట్ల స్పందిస్తూ సంఘము యొక్క అభివృద్ధికి కృషి చేయాలని మాస్ మహనీయుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం అన్నారు ఆదివారం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా అంబాల నరేష్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బొంకూరు కైలాసం మాట్లాడుతూ బహుజనుల ఐక్యత కొరకు పాటుపడుతూ సంఘము యొక్క అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు అనంతరం మాస్ మహనీయ సంఘం పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెరిక రాజేశం వద్దేపల్లి ఎల్లేష్ తోపాటు సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ఆట విడుపు



**గోదావరిఖని , జులై 14 (ప్రజాజ్యోతి)** ప్రయాణికుల రద్దీ,టికెట్ జారీ చేయడం తదితర పనులతో నిత్యం బిజీగా ఉండే ఆర్టీసీ ఉద్యోగుల ఆటవిడుపు కోసం ఒకే లక్ష్యం అనే కార్యక్రమాన్ని యాజమాన్యం తలపెట్టింది. దీనిలో భాగంగా ఆదివారం గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు వివిధ క్రీడలు నిర్వహించారు. రన్నింగ్ స్పూన్ ,అండ్ బాల్, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చర్ వంటి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం.నాగభూషణం మాట్లాడుతూ వివిధ సమస్యలతో నిత్యం సతమతమయ్యే ఉద్యోగుల ఆటవిడుపు కోసం వివిధ క్రీడలను నిర్వహించామని తెలిపారు.ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కే.గీత కృష్ణ,ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు పీకే .స్వామి,వి. ఇందిరా దేవి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక

## చట్టాన్ని దుర్వినియోగం చేయొద్దు

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య

**సుల్తానాబాద్ జులై 14 (ప్రజా జ్యోతి)** ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేయద్దని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య పేర్కొన్నారు.



ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనుల మీద దాడులను, అత్యాచారాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఎంతో పోరాటం తర్వాత ఏర్పడ్డ ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని కొద్ది మంది తమస్వార్థం కోసం వాడుకుంటూ బ్లాక్మెయిల్ కు పాల్పడుతు న్నారని అన్నారు. వారి వల్ల చట్టానికి ఉన్న గౌరవం పోతుందని స్వా ర్థ ప్రయోజనాల కోసం రాజకీయాల కక్ష కోసం ఇంత గొప్ప చట్టానికి ఉన్న విలువ తీయవద్దని తెలియజేశారు.

## ఘనంగా కార్పోరేటర్ కచ్చు రవి జన్మదిన వేడుకలు




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కరీంనగర్ వాలిబాల్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉదయం వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జన్మదిన వేడుకలు గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షుడు రవీందర్ ,వాలీబాల్ అధ్యక్షుడు గిరిధర్, సాగర్, మహేష్ ,శీను ,మాణిక్యం వంశీ సంపత్ రావు, ప్రవీణ్, హరీష్, వాకర్స్ మరియు వాలీబాల్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు పినపాక, ఇల్లందు నియోజకవర్గాలకు ఇవ్వాలి..

గుండాల, జూలై 14, ప్రజాజ్యోతి: పినపాక నియోజకవర్గం నుండి గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు పేరుతో మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారని, మొదటగా ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం సాగునీరు అందించాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం( ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ గుండాల ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. అదేవిధంగా టేకులపల్లి మండలం రోల్లపాడు చెరువు దగ్గర రిజర్వాయర్ చేసి ఎత్తిపోతల పథకం ద్వారా గుండాల మండలానికి కూడా సాగునీరు అందించాలని, గత పది పదిహేను రోజుల నుంచి వివిధ గ్రామాలలో




ఆందోళన చేస్తున్న న్యూ డెమోక్రసీ పార్టీకి మద్దతిస్తున్నామని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్ ) జాతీయ కన్వీనర్ గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ తెలిపారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకే చెందిన వారిని అందుకే ఏజెన్సీ ట్రైబల్ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం కు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొదటి ప్రాధాన్యతగా నీరు ఇచ్చి ఇతర ప్రాంతాలకు తరలించాలనికోరారు. లేనియెడల న్యూ డెమోక్రసీ పార్టీ నాయకత్వంలో జరిగే ఆందోళన పోరాటంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) పాల్గొని ఆదివాసులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తుందని హెచ్చరించారు.

## ఆసుపత్రిలో శిశువు మృతి చెందడం బాధాకరం

**గంట ముందు ఖమ్మం పంపిస్తే శిశువు బ్రతికేదే..**
**నిర్లక్ష్యం చేసినట్లు రుజువైతే వైద్యసిబ్బందిపై చర్యలు..**
**తల్లాడ పీహెచ్సీలో ఘటనపై స్పందించిన సత్తుపల్లి డిప్యూటీ డిఎంహెచ్ వో సీతారాం..**

తల్లాడ, జులై 14 (ప్రజా జ్యోతి న్యూస్): గర్భిణీకి కాన్పు నొప్పులు మొదలైన దగ్గరనుంచి గంటలోపు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం పంపిస్తే శిశువును కాపాడుకోగలిగే వాళ్ళమని సత్తుపల్లి డిప్యూటీ డిఎంహెచ్ వో సీతారాం అన్నారు. ఆదివారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో శిశువు జన్మించి మరణించిన విషయంపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం ఆయన





విలేకరులతో మాట్లాడుతూ తల్లాడలో శిశు మృతిచెందటం బాధాకరమన్నారు. గతంలో ఈ గర్భిణి లావణ్యకు మొదటి కాన్పు ఇక్కడే జరిగిందని, హాస్పటల్ పై గౌరవం ఉండటం వల్లే రెండో కాన్పు కోసం ఇక్కడికి వచ్చారని గుర్తు చేశారు. ఉదయం 10 గంటలకు నొప్పులు ప్రారంభమైతే వాటిని వైద్య సిబ్బంది పరిశీలించి వాతం నొప్పులని, ఆమెకు కూర్చోవడం, తదితర ఆసనాలు చూపెట్టారని తెలిపారు. అనంతరం రాత్రి 7:30 గంటలకు మరలా డెలివరీ నొప్పులు ప్రారంభం అయ్యాయన్నారు. ఈ సమయంలో బేబీ తలభాగం వచ్చి ఆలస్యం కావడంవల్ల ఉమ్మనీరు తాగి మృతి చెందటం జరిగిందన్నారు. నొప్పులు ప్రారంభమై గంట ముందు ఖమ్మం పంపిస్తే తల్లి బిడ్డ క్షేమంగా ఉండే వారిని తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లిని కాపాడుకునేందుకు ఖమ్మం తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుంటారన్నారు. తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రికి మంచి పేరు, ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. ఏడాదికి సుమారు 100 కాన్పులు చేస్తారని వెల్లడించారు. నెలలో సుమారు 10 లేదా 12 వరకు డెలివరీలు ఉంటాయన్నారు. కుర్చీలో స్టాఫ్ నర్స్ కుమారుడు కూర్చున్న విషయంపై విలేకరులు ప్రశ్నించగా.. అది వ్యక్తిగత విషయమని, దానిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. తల్లాడ మండలంలో ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఆసుపత్రిలో నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం రూరల్, జూలై 14 ప్రజా జ్యోతి: వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబటి సుబ్బారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అంబటి ఈశ్వర్ ఆధ్వర్యంలో అక్కడి వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా దయాకర్ రెడ్డి హాజరయ్యారు. టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలతో పాటు నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెంది, అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు. కావున వాటిని తొలగించడంతో పాటు ఇంటి పరిశర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ, వైద్యశాఖలు నిత్యం గ్రామాల్లో పర్యటించి, ప్రజలను చైతన్య పరచడంతో పాటు వారి సేవలను అందించాలని సూచించారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన తండ్రి,కుమారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్లపూడి వెంకటేశ్వర్లు, సప్పిడి ప్రభాకర్, పోతుల ప్రసాద్, సలవది రాజేష్, గొడ్డుగొర్ల గురవయ్య, షేక్ నాగులమీరా, అంబటి ఉపేందర్, షేక్ చాంద్ పాషా, షేక్ మస్తాన్, షేక్ ఠాగూర్, గుంలేటి నాగరాజు, గుడిబండ్ల సతీష్, గొడ్డుగొర్ల రమణయ్య, ఐతగాని ప్రవీణ్, అబ్బూరి సుదీర్, సిరిపురపు గోపి, కందుల పవన్, కామ భాస్కర్, కొప్పుల నవీన్, బౌందల సాయి, సురేష్, జ్ఞానేష్, జీవన్, చంటి, గోపి, తూమాటి త్రినాథ్, బోల్లెద్దు రాము, కోట రాంప్రసాద్, కందుల సాయి, గుత్తికొండ రవి, పవన్, ఠాగూర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వసతిగృహాలను తనిఖీ చేసిన డాక్టర్ మట్టా.

అందుబాటులో లేని సిబ్బంది, మెనూ పాటించని వార్డెన్.
సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు.

సత్తుపల్లి జులై 14 ప్రజా జ్యోతి ఆర్. సి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాలలో ఎన్నో సౌకర్యాలు కల్పించి, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలి అనే ఉద్దేశంతోటి మంచి సౌకర్యాలు ఏర్పరుస్తుంటే... దానికి భిన్నంగా సత్తుపల్లి హాస్టల్ సిబ్బంది పనితీరు అసహనానికి గురిచేస్తుంది. పట్టణంలోని బాలుర వసతిగృహాన్ని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ లోకి వెళ్లి చూడగా సిబ్బంది జాడే కనిపించలేదు, మెనూ లిస్ట్ లో ఉన్నట్లుగా లేదు, శనివారం రాత్రి మిగిలిపోయిన అన్నాన్ని తాలింపు వేసి ఉన్నది చూసిన నాయకులు దయానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ లో 70 మంది విద్యార్థులకు 5గురు మాత్రమే ఉండటం విడ్డూరం, వాళ్లకు కూడా మంచి ఆహారం అందించలేని పరిస్థితి. చికెన్ కూర నీళ్లను తలపిస్తుంది, సాంబార్ కూడా లేకుండా రసం మాత్రమే వుంది, కుక్ కనకారావు అడ్రస్ లోనే లేరు, వారానికి ఒకసారి గెజిటెడ్ ఆఫీసర్ లా వచ్చి



అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు పెట్టి పోతూ ఉంటారు, ఆయనకు ఒక అసిస్టెంట్ నెలకు 4వేలు జీతం ఇస్తూ వంట చేపిస్తుంటాడు. ఇదంతా చోద్యం లా చూస్తున్న వార్డెన్ బజ్జూరు వెంకటేశ్వర్లు. హాస్టల్ సిబ్బంది కుటుంబ సభ్యులు కూడా హాస్టల్లో కనిపించడం ఎంతో బాధ ఉంది అన్నారు.ఈ తతంగమంతా చూసిన డాక్టర్ మట్టా హాస్టల్ పై అధికారులు కు కంప్లైంట్ చేసి పని తీరు మార్చుకోవాలి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి హెచ్చరించారు.... అనంతరం బాలికల వసతి గృహాన్ని సందర్శించి ఆహార విషయమై విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ తో మాట్లాడి మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు, కమల్ పాషా, ఆనంద్, తోట సుశీల రాణి, సారధి రెడ్డి మహేష్ తదితరులున్నారు.

## మా నీళ్ళు మాకే కావాలి : సిపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్

సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాకు చెందినవి అవి పక్క జిల్లాలకు మళ్లించడం సరికాదు

దుమ్ముగూడెం, జూలై 14, ప్రజా జ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర మొదలైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏ ఒక్క మండలానికి ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల పనితీరని అర్థమవుతుందని న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్లి పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీలు ఇచ్చిన పిలుపులో ఈరోజు లిదుమ్ముగూడెం లక్ష్మీనగరం గ్రామంలో గ్రామంలోలి జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల మొత్తం గోదావరి నీళ్లు తరలిస్తుంటే నీళ్లు నిధులు నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమం తో సాధించుకున్న ఈ తెలంగాణ ప్రభుత్వం కూడా సీతారామ ప్రాజెక్టులో అన్యాయం చేస్తే కొట్లాడి సాధించుకున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఈరోజు ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఒక్క ఎకరాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో అంతర్యమేమిటో చెప్పాలని వారు అన్నారు.ఈ జిల్లాలో జిల్లాలో పాత డిజైన్లు మార్చి కొత్త డిజైన్ తీసుకువచ్చి భద్రాద్రి కొత్తగూడెంకి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారన్నారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల హక్కుని సామాజిక సూత్రాలను కూడా మరిచిపోయి చట్టబద్ధత హక్కులను కూడా మరిచిపోయి ఈ ముగ్గురు మంత్రులు నీళ్లను పక్క జిల్లాల తరలించడం అంటే ఇక్కడ ఏజెన్సీ ప్రజలపై వీళ్ళకి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారు అన్నారు.తక్షణమే గోదావరి నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్త పాటు ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని ఏజెన్సీలో ఉన్న భూములను సస్యశ్యామలం చేయాలని ఇక్కడున్నటువంటి



ప్రజల్ని రైతుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు అన్నారు.అలాగే టేకులపల్లిలో రోళ్ళపాడు రిజర్వాయర్ కడితే ఈ జిల్లా తో పాటు పక్క జిల్లాలకు కూడా ఉపయోగం జరుగుతుందని ఆ క్రమంలో రోళ్ళపాడు రిజర్వాయర్ని నిర్మించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బుద్దులు సమ్మక్క మడకం సమ్మక్క మడకం సీత శ్రీ శీలం లక్ష్మి దేవి అజయ్ రాజు రమేష్ కనక తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్, అల్యూమిని పూర్వ విద్యార్థుల సహకారంతో నూతన గ్రంథాలయం

ప్రజాజ్యోతి,ఏన్కూర్ జులై 14
ఏన్కూరు గురుకుల పాఠశాల లో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయాన్ని ఆదర్శంగా తయారు చేయాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్ కోరారు. ఆదివారం స్థానిక గురుకుల పాఠశాలలో అభయ ఫౌండేషన్, అల్యూమిని పూర్వ విద్యార్థులు సంయుక్తంగా 13 లక్షలతో నిర్మిస్తున్న గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అభయ ఫౌండేషన్ 8 లక్షలు, అల్యూమిని పూర్వ విద్యార్థులు 5 లక్షల రూపాయలు నిర్మాణానికి ఖర్చు చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆకాంక్షించారు. విజ్ఞాన బండా గారాలను సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి,



విశ్రాంత గురుకుల సంస్థ అసిస్టెంట్ సెక్రటరీ కొదుమూరు రవి,అల్యూమిని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బండి గిరిబాబు, సభ్యులు జోగారావు,కృష్ణయ్య, బిక్షం, వెంకన్న,వేల్పుల నరసింహారావు, కుటుంబరావు, కృష్ణ, గురుకుల పాఠశాలఏటీపీ సునీల్, డిప్యూటీ వార్డెన్ విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు వేమురాజు, శ్రీనివాస్,అంజద్ పాషా, రవికుమార్, స్వప్న, అనిల్,తదితరులు పాల్గొన్నారు

## ఉన్నతాధికారుల ఆదేశాలు భేఖాతర్..!

**-స్థాయికి మించి వైద్యం చూస్తున్న ఓ మెడికల్ ప్రాక్టీషనర్...?**
**-పీడీ కంపెనీల మందులను ఇస్తున్న వైనం..!**
**-తన మనుగడ సాగడం లేదనే అక్కసు..?**
**-జూనియర్ పై ఆ సీనియర్ జూలూమ్**
**-పంచాయతీ పెట్టించిన ఆ సీనియర్ మెడికల్ ప్రాక్టీషనర్...?**
**-సెలైన్స్ పెట్టవద్దని నిబంధన తుంగలో..!**
**-పారా సెట్ మాల్ ఐవి పెట్టడం ఏమిటో..?**
**-వైద్య ఆరోగ్య శాఖాధికారులు జర స్పందించరూ...**

ఇల్లందు, జులై 14, ప్రజాజ్యోతి:
మెడికల్ ప్రాక్టీషనర్ లుగా పిలువబడే ఆర్.యం.పి లు కేవలం ఫస్ట్ ఏయిడ్ చికిత్స మాత్రమే చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వారి ఆదేశాలను భేఖాతర్ చేస్తూ మండలంలోని మర్రిగూడెం, మాణిక్యారం, కొమరారం గ్రామాలలో మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్.యం.పి) గా ఉన్న ఒకరు తన ఇష్టానుసారంగా రోగులకు చికిత్స నిర్వహించడం జరుగుతుందని పక్కా సమాచారం. పైగా ఆ మెడికల్ ప్రాక్టీషనర్ స్థాయికి మించి వైద్యం చేయడంతో పాటు వైద్యశాలను ఏర్పాటు చేసి అందులో రోగులకు పలు రకాల టెస్టులు సైతం చేస్తున్నట్లు తెలుస్తుంది. మరీ ముఖ్యంగా తన వద్దకు వచ్చే రోగులకు పిడి కంపెనీల మందులను ఇస్తూ వారి ప్రాణాలతో చెలగాటం మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.
గత కొన్ని రోజుల నుండి వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడే వారికి మరొక మెడికల్ ప్రాక్టీషనర్ వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయకుండా వైద్యం చేయడం జరుగుతుంది. దీంతో సదరు సీనియర్ మెడికల్ ప్రాక్టీషనర్ గా చెప్పుకునే ఓ వ్యక్తి రోగులను ఇబ్బందులకు గురి చేయకుండా వైద్యం చేస్తున్న మరొక మెడికల్ ప్రాక్టీషనర్ ను నువ్వు జూనియర్ అని, తన మనుగడ కొనసాగడం లేదనే అక్కసుతో మరి కొంతమంది మెడికల్ ప్రాక్టీషనర్లతో పంచాయతీ పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా సదరు సీనియర్ మెడికల్ ప్రాక్టీషనర్ గా చలామణి అవుతున్న ఆ వ్యక్తి పారాసెట్ మాల్ (1000 యంజి) ఐవి ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి పెట్టడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. వాస్తవానికి మెడికల్ ప్రాక్టీషనర్లు కేవలం వైద్యం కోసం వచ్చే వారికి ప్రథమ చికిత్స నిర్వహించి ఇతర హాస్పిటల్స్ కు పంపించాల్సి ఉంటుంది. ఇల్లందు మండల వ్యాప్తంగా ఉన్న మెడికల్ ప్రాక్టీషనర్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేవలం ప్రథమ చికిత్సను మాత్రమే నిర్వహించడం జరుగుతుంది. కానీ సీనియర్ మెడికల్ ప్రాక్టీషనర్ గా చెప్పుకుంటున్న ఆ వ్యక్తి మాత్రం మండలంలోని మర్రిగూడెం, మాణిక్యారం, కొమరారం గ్రామాలలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు తనకేమీ వర్తించవనే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు స్పందించి నిబంధనలను తుంగలో తొక్కుతూ తన ఇష్టానుసారంగా వైద్యం చేస్తున్న ఆ సీనియర్ మెడికల్ ప్రాక్టీషనర్ గా చెప్పుకుంటున్న సదరు వ్యక్తిపై విచారణ నిర్వహించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## మహిళా కమిటీ ఆధ్వర్యంలో గోరింటాకు పండుగ

అఖిల భారత బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం

ఖమ్మం టౌన్, జూలై 14 ప్రజా జ్యోతి:
అఖిల భారత బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం మహిళా కమిటీ ఆధ్వర్యంలో గోరింటాకు పండుగ, లలితా సహస్ర నామ పారాయణ నిర్వచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి – మాధవి దంపతులు, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రేస్ ఉపాధ్యక్షురాలు స్వరూప పాల్గొన్నారు. మహిళా కమిటీ విస్తరణలో భాగంగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి. సోమరాజు శ్రీదేవి, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా సత్రం శశిప్రభ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా వల్లూరి అంజని, ఖమ్మం పట్టణ అధ్యక్షురాలిగా ఆదిరాజు పద్మావతి, తెలంగాణా రాష్ట్ర యువజన మహిళా విభాగం అధ్యక్షురాలు గా పరిమి మౌళికను నియమించడం జరిగిందన్నారు. కుల, మతాలకు అతీతంగా పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణి శర్మ, వల్లూరి రంగారావు, కొలిపాక జ్యోతి, అక్కిరాజు గోపాల కృష్ణారావు, కావూరు ఆంజనేయ శాస్త్రి, కొండపల్లి నాగేంద్ర శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆ గౌరీ మాత ఆశీశ్శులు కలగాలని జాతీయ మహిళా అధ్యక్షురాలు పరిమి అనంత లక్ష్మి కోరారు. అఖిల భారత బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## దేవాదాయ శాఖలో అర్చకుల బదిలీల వివాదం

భద్రాచలం, జూలై 14, ప్రజాజ్యోతి
సాధారణ బదీలీల్లో భాగంగా ఉద్యోగస్తులతో పాటు ఆలయ అర్చకుల జాబితాను సేకరించిన రాష్ట్రప్రభుత్వం.బదిలీలు



కోరుకున్న వారితో పాటు నాలుగేళ్లకు పైబడి ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులు, అర్చకులకు స్థాన చలనం.అర్చకులు మినహా కేవలం శాఖాపరమైన సిబ్బంది మాత్రమే గతంలో బదిలీ అయ్యేవారు.ఈదఫా అర్చకులను సైతం బదిలీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలు యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ క్షేత్రాలు సహా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో అర్చకులుగా నిర్వహిస్తున్న వారి జాబితా సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం బధిలీల ధీశగా అడుగులేస్తుడంటంతో ధశబ్దాలుగా ఇక్కడ అర్చకులుగా చేస్తున్న వారు వేరే అలయాల్లో పనిచేసెందుకు విముకత వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ఆలయాల అర్చకులు.అర్చకుల బదిలీ నిర్ణయంపై పునరాలోచన చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు పలు ఆలయ అర్చకులు సమర్పిస్తున్నారు.ఆలయాల ఆగమ శాస్త్రాలనుసరించి పూజాధిక్రతువులు చేశామని ఇప్పుడు బదిలీల పేరిట వేరొక ఆలయానికి పంపితే ఆయా ఆగమశాస్త్రాలను అనుసరించి పూజాది క్రతువులు చేయాల్సి వస్తుందంటున్న అర్చకులు ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం ఆగమశాస్త్రానికి విఘాతం కల్పిస్తుందంటున్న అర్చకులు.ఈ నేపథ్యం లో శ్రీభద్రాచల సీతారామ అర్చక సంఘం ఆధ్వర్యంలో అర్చక బదిలీలను నిలిపివేయాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కు వినతి పత్రం అందజేశారు. విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్.తక్షణమే సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవచూపుతానని అర్చకులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చినట్లు సమాచారం.

## ప్రముఖ సింగర్ ఫక్రుద్దీన్ కు ఘన సన్మానం

ఖమ్మం ప్రతినిధి, జూలై 14 ప్రజా జ్యోతి: హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆదివారం



జరిగిన జాతీయ వినియోగదారుల మానవ హక్కుల సమితి జాతీయ సదస్సులో ప్రముఖ సింగర్ , సోషల్ వర్కర్ ఫక్రుద్దీన్ ను ఘనంగా సన్మానించారు. నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ ఆర్కే జైన్ మరియు చీఫ్ జస్టిస్ చంద్రకుమార్ , తెలంగాణ చైర్మన్ షహరాభాను, వైస్ చైర్మన్ ఖైబా సుల్తానా , ఇస్లాముద్దీన్ లు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన సదస్సు కరపత్రలు ఆవిష్కరణ

ఖమ్మం టౌన్, జూలై 14 ప్రజా జ్యోతి:
సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఖమ్మంలో ఈనెల 22వ తారీకు సోమవారం టి.టి.డి.సి. ఇల్లందు క్రాస్ రోడ్ నందు జరుగు సదస్సును జయప్రదం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బాణోత్ కిషన్ నాయక్ పిలుపునిచ్చారు . మాతండాలో మారాజ్యం" కావాలనీ గిరిజనులకు అన్ని రంగాలలో జనాభదామాష ప్రకారం వాటా ఇవ్వాలని సేవాలాల్ సేన ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నదని దేశంలో , రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకు జటిలమైపోతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారు తప్ప పరిష్కారం చూపటంలేదుని విమర్శించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తు జరిగే సేవాలాల్ సేన జిల్లా సదస్సును జయప్రదం చేయాలని. జి.ఓ.నెం 33 , జి.ఓ. నెం 3. పరిరక్షణ కోసం సేవాలాల్ సేన పోరాటాన్ని ఉధృతం చేసే విధంగా కార్యచరణ రూపొందించే విధంగా పోరాటాన్ని రూపొందించుకొనే జిల్లా సదస్సు అన్నారు . గిరిజనులకు 10% రిజర్వేషన్లు అమలు చేయాలి , జి.ఓ. నెం 3 పునరుద్దరణ చేయాలి , తండాలు గ్రామ పంచాయితీలను రెవన్యూ గ్రామ పంచాయితీలు గా గుర్తించాలి , తండా బోర్డు కమిటీలను ఏర్పాటు చేయాలి , ఐ.టి.డి.ఎ. బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి , ప్రతి ఎకరాకు పోడు భూమికి హక్కు పత్రాలు ఇవ్వాలి , రైతు భీమా, రైతు బంధు , బ్యాంక్ రుణాలను వర్తింపజేయాలి , తండా ప్రజలపై ఎక్స్ పోలీస్ల దాడులను అరికట్టాలి , ఏజెన్సీ ప్రాంతములో 1/70 యాక్ట్ చట్టాన్ని పకడ్బందిగా అమలుచేయాలని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గు గనుల ప్రవేటీకరణను విరవించుకోవాలి , సేవాలాల్ మహారాజ్ మేరామా యాడి ఆలయాలకు దీప ధూప నైవేద్యాల కింద నెలకు 15,000/-రూపాయలు ఇవ్వాలి , మైదాన ప్రాంత గిరిజనలకు ప్రత్యేక ఐ.టి.డి.ఎ లను ఏర్పాటు చేయాలి అనే డిమాండ్లతో కూడిన కరపత్రాలను పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ బాణోత్ శ్రీకాంత్ నాయక్ , జిల్లా నాయకులు రాజ్ కుమార్ ,పృథ్వి నాయక్ , బనోత్ బాబు నాయక్ , కుమార్ నాయక్ , శ్రీను నాయక్ , దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కొండపోచమ్మకు దర్శించుకున్న ఎంపి

జగదేవపూర్, జులై14(ప్రజాజ్యోతి): రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఆదివారం జగదేవపూర్ మండలం తిగుల్ నర్సాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఎంపీకి ఘన స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. ఎంపీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే టిపిసిసి అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు కొండపోచం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆషాడ మాసం కావడంతో కొండ పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. వర్షాలు కురిసి పాడిపంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మహేందర్ రెడ్డి, భాను ప్రకాష్ రావు, రాజు, మురళి ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి, కనకయ్య, సుధాకర్ ,లక్ష్మణ్, హరి ,చిన్న తత్తేలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

సిర్గాపూర్ జులై 14(ప్రజాజ్యోతి) :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై డి. వెంకట్ రెడ్డిని



ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్ పాటిల్, బసిరెడ్డి, రవీందర్ పాటిల్, సంజీవ్ మర్యాదపూర్వకంగా కలసి శాల్వతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన చట్టాలతో ప్రమాదంలో భావ వ్యక్తీకరణ

### బాధితులనే బాధించే అవకాశం.. కొన్ని కేసుల్లో పోలీసులకు విస్తృత అధికారం

### నూతన చట్టాలు - సమాజంపై ప్రభావం: సెమినార్ లో సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి, జూలై 14 ప్రజా జ్యోతి: కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాలతో భావ వ్యక్తీకరణకు ప్రమాదం ఏర్పడిందని ప్రశ్నించే తత్వాన్ని చంపేసే విధంగా చట్టాలు రూపొందించబడ్డాయని సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. కొన్ని కేసుల్లో పోలీసులకు విస్తృత అధికారం కల్పించడం సహేతుకం కాదన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నూతన చట్టాలు సమాజంపై ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సెమినార్లో విద్యాసాగర్రెడ్డి మాట్లాడుతూ గత చట్టాలు బ్రిటిష్ పాలనలో రూపొందించబడ్డాయని నూతన చట్టాల రూపకల్పన పై దృష్టిసారించిన ప్రభుత్వం కులంకుషంగా చర్చించకుండానే చట్టాల అమలుకు పూనుకుందని కేవలం 43గంటల 23 సెకన్లు మాత్రమే చర్చించారని ఆయన తెలిపారు. పేరు బ్రిటిష్ చట్టాలదే అయినా చట్టాల మార్పు వెనక బిజెపి మార్క్ దాగి ఉందని 10 శాతం గతంలో ఉన్న భారతీయ శిక్షాస్మృతిని మార్చి భారతీయ న్యాయ సంహితను తీసుకు వచ్చారని ఇందులో సాంకేతికత పరిజ్ఞానానికి ప్రాధాన్యత నివ్వడంతో కేసుల్లో పారదర్శకత లోపిస్తుందని ఆయన తెలిపారు. ఏ తప్పుకు ఏ శిక్ష అన్నది భారతీయ శిక్షాస్మృతి ప్రకారమే తీసుకుని భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా సంహిత చట్టాలను తీసుకు వచ్చారని విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. పార్లమెంటులో విపక్షాన్ని బయటకు పంపి 20 డిసెంబరు 2023న పార్లమెంటులో 21 డిసెంబరు 2023న రాజ్యసభలో ఆమోదం పొంది 25 డిసెంబరు 2023న గెజిట్ గా రూపొందించబడిందని ఆయన తెలిపారు. ఈ చట్టాల అమలు వల్ల దుష్పరిణామాలను పరిగణలోకి తీసుకో లేదని ఐపిసిలో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో 358కి కుదించారని ఆయన తెలిపారు. 124 ఎ సెక్షన్లో గతంలో ఉన్న రాజ ద్రోహం స్థానే దేశ ద్రోహం చట్టాన్ని తీసుకు వచ్చారని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని 163వ సెక్షన్ సోషల్ మీడియాలో ఈ దేశానికి వ్యతిరేకంగా మాట్లాడినా, ప్రచారం నిర్వహించినా దేశ ద్రోహం కేసు నమోదు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొన్నింటిలో పోలీసుల జోక్యాన్ని తగ్గించారని ముఖ్యంగా తూనికలు, కొలతలకు సంబంధించి గతంలో పోలీసులు తనిఖీలు చేసి



కేసులు నమోదు చేసే వారని కానీ ఇప్పుడు పోలీసులకు అవకాశం లేదని కేవలం ఆ శాఖాధికారులు మాత్రమే తనిఖీలు నిర్వహించనున్నారని తెలిపారు. కొన్ని చట్టాలను కఠినతరం చేశారని గతంలో సాధారణ శిక్షల స్థానే ఇప్పుడు జీవితకాల ఖైదు, మరణ శిక్షను సైతం విధించేవిధంగా చట్టాలను రూపొందించారన్నారు. ఇప్పుడు 16 ఏళ్ల లోపు బాలికపై అత్యాచారం జరిగితే కనీసం 20 ఏళ్లు శిక్షపడే అవకాశం ఉందన్నారు. గతంలో జీవిత ఖైదు అంటే కొన్నేళ్లకు పరిమితమయ్యేదని కానీ ఇప్పుడు సహజ సిద్ధమైన జీవితం ఉన్నంత కాలం ఖైదు విధించే అవకాశం ఉందన్నారు. నూతన చట్టాలు ఒకటి జూలై 2024 నుంచి అమల్లోకి వచ్చిన గతంలో ఐపిసి ప్రకారం నమోదైన కేసులను ఆ సెక్షన్ల ద్వారానే విచారిస్తారని పాత కేసులు పూర్తయ్యే వరకు కొత్త, పాత చట్టాలతో పని చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఫోక్సో లాంటి కేసుల్లో బాధితురాలి పేరును కానీ, కుటుంబ పేరును కానీ విచారణ పూర్తయ్యేంత వరకు బహిర్గత పర్చరాదని పోలీసులు సైతం వివరాలు సీల్డ్ కవర్లో న్యాయమూర్తికి అందించి పేరుకు బదులు బాధితురాలి పేరును వాడాల్సి ఉంటుందని విద్యా సాగర్ రెడ్డి సూచించారు. మీడియా సైతం బాధితురాలి పేరును ఉచ్చరిస్తే శిక్షించే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గతంలో ఉన్న చట్టాలను ఇప్పుడు తీవ్రతరం చేశారని ఢీకొట్టి పారిపోవడం లాంటివి చేస్తే పదేళ్ల వరకు శిక్ష ఉండే అవకాశం ఉందని నాన్బెయిలబుల్ కేసులు 102 (2) బిఎన్ఎస్ ప్రకారం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయవచ్చునన్నారు. ప్రభుత్వాల పట్ల కానీ, ప్రజాప్రతినిధుల పట్ల కానీ దురుసుగా ప్రవర్తించడం, అడ్డుకోవడం లేదా బెదిరింపులకు పాల్పడడం ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడం లాంటి వాటిని నేరాలుగా పరిగణించి ప్రస్తుత నూతన చట్టాలలో శిక్షను ఖరారు చేశారని ఆయన తెలిపారు. కొన్ని సెక్షన్లలో పోలీసులకు విపరీతమైన అధికారాలు ఇచ్చారని గతంలో రెవెన్యూ అనుమతితో కూడిన చట్టాలు అమలయ్యే అవకాశం ఉండగా ఇప్పుడు పోలీసులే నేరుగా చట్టాన్ని అమలు చేసే అవకాశం ఉందని విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఇది ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడమేనన్నారు. గతంలో హత్యాయత్నం కేసుకు సంబంధించి నేరం జరిగిన తీరును బట్టి జీవిత ఖైదు లేదా పదేళ్లు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. అన్నింటికి మించి మోడీ, అమిత్ షాలను మాత్రమే సంప్రదించి ఈ చట్టాలను అమలు చేశారని ఇందులో న్యాయ నిపుణులను కానీ బార్ కౌన్సిల్ను కానీ పరిగణలోకి తీసుకోలేదన్నారు. కలెక్టర్ కొన్ని కేసులకు సంబంధించి స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ను నియమించే అవకాశం ఉందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఇది అధికార దుర్వినియోగానికి అవకాశం ఇస్తుందని ఆయన తెలిపారు. భారతీయ సాక్ష్యా సంహితలో సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుంటున్నారని మారిన



పరిస్థితుల్లో ఇది దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని మార్ఫింగ్ జరగడం ద్వారా నిందితులు తప్పించుకోవడం లేదా నేరస్తులు కానీ వారిని నేరస్తులుగా నిరూపించేఅవకాశం ఉందని విద్యాసాగర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మహిళలపై దాడులకు సంబంధించి పోలీసులు అప్పటికప్పుడు ఎఫ్ ఐఆర్ చేయకుండా 14 రోజుల పాటు కాలయాపన ను ఉన్నతాధికారి అనుమతితో చేసే అవకాశం ఉందని దీని వల్ల కొన్ని సందర్భాలలో కేసులు తారుమారు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. గతంలో ఓ కేసు నమోదైనప్పుడు అప్పుడు బాధ్యతల్లో ఉన్న అధికారి మాత్రమే కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు ఆ స్థానంలో వచ్చిన అధికారులు ఎవరైనా సాక్ష్యం చెప్పే వెసులుబాటు కల్పించారని దీని వల్ల తీర్పుల్లో న్యాయం జరగక పోవచ్చునని ఆయన అన్నారు. ఈ సెమినార్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి. యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, కో ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కనకం జనార్ధన్, ఐఏఎల్ నాయకులు పట్టాభి, ఎస్ కె లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, ఎడ్యుకేషన్ సబ్ కమిటీ సభ్యులు శింగు నర్సింహారావు, ప్రముఖ న్యాయవాది ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్ రావు బీజేపీలోకి రావొచ్చు..

మొదటిపేజీ తరువాయి..

ప్రశంసలు కురిపించారు. తమ పార్టీలోకి ఎవరు వచ్చినా స్వాగతిస్తామని, అయితే, వారు రాజీనామా చేసి రావాల్సి ఉంటుందని వివరించారు. హరీశ్ రావు బీజేపీలోకి వచ్చినా స్వాగతిస్తామని, అయితే, ఆయన కూడా రాజీనామా చేసి రావాల్సి ఉంటుందని చెప్పారు. రాజీనామా చేసి వచ్చిన వారిని ఉపఎన్నికలో గెలిపిస్తామని తెలిపారు. అయితే, తాను హరీశ్ రావుతో మాట్లాడలేదని చెప్పారు. ఆయన వివాదరహితుడని స్పష్టం చేశారు. అంతేకాదు, బీఆర్ఎస్ పార్టీలో ఆయన ఒక్కడే మంచి నాయకుడని పొగడ్తలు కురిపించారు. ఎమ్మెల్యేలు ఏ గుర్తుతో గెలిచారు? ఏ పార్టీలో చేరుతున్నారు? అని బండి సంజయ్ ప్రశ్నించారు. వారంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వేరే పార్టీల ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే ఉప ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారనే ప్రచారాన్ని బండి సంజయ్ ఖండించారు. అదంతా కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న పొలిటికల్ డ్రామా అని పేర్కొన్నారు . ఇక బీజేపీలోకి వస్తే మాత్రం ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. బీజేపీ పెద్దలతో విలీన చర్చలు జరిపిన కేటీఆర్తోపాటు హరీశ్ రావు కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయి. వీరిద్దరూ ఢిల్లీలో బీజేపీ పెద్దలతో సంప్రదింపులు జరపగా సూత్రప్రాయంగా అంగీకారం కుదిరినట్టు తెలిసింది. ఇందులో భాగంగానే త్వరలోనే బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో చేరుతారనే చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంలో బీఆర్ఎస్ నాయకుడు, సంప్రదింపుల్లో పాల్గొన్న హరీశ్ రావును బండి సంజయ్ ఆకాశానికెత్తడం చర్చనీయాంశమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో భంగపడ్డ బీఆర్ఎస్.. లోక్ సభ ఎన్నికల్లో గుండు సున్నా పెట్టింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోకపోవడంతో ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంలో పడింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీని నిలుపుకోవాల్సిన అవసరం ఏర్పడింది.



# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా.. మేం రోగులను ఆదుకుంటున్నాం

### ఎల్ఓసిల ద్వారా 120మందికి పైగా రూ.కోటి వరకు అందజేత

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో 132 మందికి రూ.32.66లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కూసుమంచి జూలై14 ప్రజా జ్యోతి పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,



సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక .. పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకుఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, రాష్ట్ర టీపిసిసి సభ్యులు కొరివి వెంకటరత్నం, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, మదాసు. ఉపేందర్ జొన్నలగడ్డ రవికుమార్, హాఫీజుద్దీన్, పోటు లెనిన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, ఎడవెల్లి రామ్ రెడ్డి, బెల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఎండి కలీం, జర్పుల. శ్రీనివాస్, మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, భీష్మాచారి, పెండ్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, అయిత గాని నాగేశ్వరరావు, అంబాల లింగయ్య, మొక్క ఉపేందర్, అయిత గాని రాంగోపాల్, గోపి సింహాద్రి, మాజీ సర్పంచులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుసగా రెండో సారి చాంపియన్ అల్కరాజ్

మొదటిపేజీ తరువాయి..

కరిపించిన ఈ స్పెయిన్ బుల్ ఆదివారం స్పెయిన్ కోర్టులో తన సత్తా చాటాడు. మొదటి నుంచి దూకుడుగా ఆడిన అల్కరాజ్ వరుస సెట్స్ లో ఎంతో ప్రావిణ్యం ఉన్న నొవాక్ జకోవిచ్ ను ఓడించి వరుసగా రెండోసారి టైటిల్ ను పొందాడు. మొదటి రెండు సెట్లను కాస్త సునాయాసంగానే గెలిచిన అల్కరాజ్ కు మూడో సెట్ లో కాస్త గట్టి పోటీ ఏర్పడిన మొత్తానికి విజయం సాధించాడు.ఇక మ్యాచ్ విజయం తర్వాత ప్రేక్షకులకు విజయాభివందనం చేసి.. విజిటర్స్ గ్యాలరీ లోకి వెళ్లి తన టీమ్మేట్స్ తో కలిసి సంబురాలు చేసుకున్నాడు. గతఏడాది వింబుల్డన్ ఫైనల్లోనూ అల్కరాజ్ చేతిలో జకోవిచ్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం 21 ఏండ్ల వయసులోనే రెండో వింబుల్డన్ టైటిల్ గెలిచిన అల్కరాజ్ టెన్నిస్ చరిత్రలో మరో నూతన శకం మొదలైందని చాటుతున్నాడు.



## నేపాల్ నూతన ప్రధానిగా కెపి శర్మ ఓలి

నేపాల్ నూతన ప్రధానిగా కె.పి.శర్మ ఓలి నియమితులయ్యారు. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహాల్ అలియాస్ ప్రచండ(69) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవల కుప్పకూలిన విషయం తెలిసిందే. పార్లమెంటులోని ప్రతినిధుల సభలో శుక్రవారం నిర్వహించిన విశ్వాస పరీక్షలో ప్రచండ ఓడిపోయారు. ఈ క్రమంలోనే కె.పి.శర్మ ఓలి (72) నేతృత్వంలోని సీపీఎన్-యూఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్(ఎన్సీ)ల కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే 165 మంది సభ్యుల (సీపీఎన్-యూఎంఎల్- 77, ఎన్సీ- 88) సంతకాలను ఓలి సమర్పించారు.

275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 ఓట్లు కావాల్సి ఉండగా, ప్రచండకు అనుకూలంగా 63 ఓట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. దీంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. కొత్త ప్రధానిగా ఓలిని దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ నియమించారు. ఓలితో పాటు కొత్త మంత్రివర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. కొన్ని రోజుల క్రితమే ఓలి, దేవ్బాల మధ్య అధికారాన్ని పంచుకోవడంపై ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆయన ఇదివరకు రెండుసార్లు ప్రధానిగా పనిచేశారు. ఆ తర్వాత పార్లమెంటు గడువు ముగిసేవరకూ దేవ్బా ప్రధానిగా కొనసాగుతారు.



# రికవరీ నోటీసులు ఇవ్వొద్దు

మొదటిపేజీ తరువాయి..



ఆసరా పింఛన్లు దుర్వినియోగమవుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ కుటుంబ పింఛను పొందుతున్న వారు సైతం 'ఆసరా' పొందుతున్నట్లు వెల్లడైంది. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణలో బయటపడిన వారికి ఈ పింఛను రద్దు చేయడంతో పాటు గతంలో పొందిన మొత్తాన్ని రికవరీ చేయాలని ఆదేశించింది. అయితే, ఈ వ్యవహారంలో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసే వరకు రికవరీ నోటీసులు ఇవ్వొద్దని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

### చరిత్ర సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీ..

ప్రధానమంత్రి నరేంద్రమోదీ క్రేజ్ నానాటికీ పెరుగుతోంది.. అటు రాజకీయాలైనా.. ఇటు సోషల్ మీడియా అయినా.. తగ్గేదేలే అంటూ మోదీ దూసుకెళ్తున్నారు. ఇప్పటికే.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాప్ లో ఉన్నారు. ఏ దేశాధినేతకు లేనంత క్రేజ్.. భారత ప్రధానమంత్రికి నానాటికి పెరుగుతుండటం అంతర్జాతీయంగా ఆసక్తికరంగా మారింది. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ.. అనతికాలంలోనే సోషల్ మీడియాలో మరో రికార్డును సృష్టించారు. సోషల్ మీడియా ప్లాట్ఫాం ఎక్స్ లో నరేంద్రమోదీ ఫాలోవర్ల సంఖ్య 100 మిలియన్లు దాటింది.. 100 మిలియన్లకు పైగా ఫాలోవర్లతో సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్లో అత్యధికంగా అనుసరించే ప్రపంచ నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ మరో మైలురాయిని నెలకొల్పారు. పీఎం మోడీ %శ% హ్యాండిల్ గత మూడు సంవత్సరాలలో సుమారు 30 మిలియన్ల వినియోగదారులు ఫాలో అవుతున్నారు.. మొత్తం మీద 100 మిలియన్ల మార్క్ దాటడం.. మామూలు విషయం కాదు..వివిధ భారతీయ రాజకీయ నాయకుల సోషల్ మీడియా ఫాలోయింగ్లను పోల్చినప్పుడు.. సోషల్ మీడియా ఫాలోవర్ల పరంగా %ూవీ% మోడీ ప్రత్యేకంగా నిలుస్తారు. రాహుల్ గాంధీకి 26.4 మిలియన్లు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు 27.5 మిలియన్లు, సమాజ్వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్కు 19.9 మిలియన్లు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి 7.4 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆర్జేడీకి చెందిన లాలూ ప్రసాద్ యాదవ్కు 6.3 మిలియన్లు, తేజస్వి యాదవ్కు 5.2 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉండగా, ఎన్సీపీ అధినేత శరద్ పవార్కు 2.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతం 38.1 మిలియన్ల మంది అనుచరులను కలిగి ఉన్న అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, ప్రస్తుత దుబాయ్ పాలకుడు హెచ్హెచ్ షేక్ మహ్మద్ (11.2 మిలియన్లు), పోప్ ఫ్రాన్సిస్ (18.5 మిలియన్లు) వంటి ప్రపంచ నాయకుల కంటే ప్రధాని మోదీ చాలా ముందున్నారు.

ఎక్స్ లో ప్రధాని మోడీకి ఉన్న ప్రజాదరణను చూసి, ప్రపంచ నాయకులు %ూవీ% మోడీతో సోషల్ మీడియాలో అనుసరించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే మోదీతో కనెక్ట్ అవ్వడం వలన.. వారి ఫాలోవర్ల సంఖ్య, వీక్షణలు, రీపోస్ట్లు గణనీయంగా పెరుగుతాయి. ఇటీవల ఇటలీతో పాటు ఆస్ట్రియాలో కూడా ఇదే కనిపించింది. విరాట్ కోహ్లి (64.1 మిలియన్లు), బ్రెజిలియన్ ఫుట్బాల్ క్రీడాకారుడు నేమార్ జూనియర్ (63.6 మిలియన్లు), అమెరికన్ బాస్కెట్బాల్ ప్లేయర్ లెబ్రాన్ జేమ్స్ (52.9 మిలియన్లు) ఫాలోవర్స్ వంటి యాక్టివ్ గ్లోబల్ అథ్లెట్లతో పోల్చినప్పుడు ప్రధాని మోదీకి ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు.

## నేడు నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి

మొదటిపేజీ తరువాయి..

హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ నిరసనలను ఉధృతం చేస్తున్న నిరుద్యోగులను కట్టడి చేసేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సెక్రటేరియట్ ముట్టడిని భగ్నం చేసేందుకు నిరుద్యోగులను ఎక్కడికక్కడే ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. చాలాచోట్ల విద్యార్థి నేతలను నిర్బంధంలోకి తీసుకున్నారు. అశోక్నగర్, దిల్సుఖ్నగర్, ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న విద్యార్థులను, నిరుద్యోగులను వెతికిమరీ పట్టుకుని ఠాణాల్లో వేశారు. అశోక్నగర్, చిక్కడపల్లి ప్రాంతాల్లోని అన్ని బుక్స్టోర్స్, టీ స్టాళ్లను మూసివేయించారు. అశోక్నగర్, చిక్కడపల్లి ప్రాంతాల్లో అనధికారికంగా 144 సెక్షన్ను అమలు చేస్తున్నారు. ప్రతి గల్లీలో పహారా కాస్తున్నారు. సెంట్రల్ లైబ్రరీ వద్ద గస్తీ తిరుగుతున్నారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లకుండా పికెట్లు ఏర్పాటు చేశారు. సెక్రటేరియట్కు వచ్చే దా రుల్లో పోలీసులు భారీగా మోహరించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967